శనివారం 31, జనవరి 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

శ్రీవారి లడ్డూ తయారీలో..

**కల్తీ నెయ్యి ముమ్మాటికీ నిజం**

- స్పష్టంగా వెల్లడించిన సిట్ ఛార్జ్‌షీట్
- కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలను తయారు చేసి అపచారం
- హిందూ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

15

# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4



- సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి
- జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం
- పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకే సంజీవని ప్రాజెక్టు
- పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి
- గుంటూరు జీజీహెచ్‌లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు సీఎం అభినందన

2

> *గుంటూరు జీజీహెచ్‌లో కానూరి-జింఖానా మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, అధునాతన చికిత్సా విధానాల ద్వారా తల్లులు, నవజాత శిశువులకు మేలైన వైద్యసేవలు అందుతాయి. సంపాదించిన దాంట్లో సమాజానికి తిరిగి ఇవ్వాలనే గుంటూరు వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల దాతృత్వానికి ఈ కేంద్రం ప్రత్యక్ష నిదర్శనం. నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వారు చూపిస్తున్న నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం.*
>
> – సీఎం చంద్రబాబు నాయుడు



చెరువులో తమిళనాడు, కర్ణాటక..

## టూరిజానికి ట్రై జంక్షన్ కుప్పం

- అధునాతన నైపుణ్యాల శిక్షణా కేంద్రంగా నవదిశ సెంటర్
- అన్ని రంగాల్లో నియోజక అభివృద్ధే ధ్యేయం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- రాష్ట్రంలో తొలి కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను కుప్పంలో ప్రారంభించిన సీఎం
- మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కుంగుంది బౌల్డరింగ్ పార్క్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

4

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

- ఇన్నోవేషన్లను ప్రోత్సహిస్తున్నాం
- స్టార్టప్ కంపెనీలకు అండగా ఉంటున్నాం
- నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్
- విద్యార్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు
- కుప్పంలోని అగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టిన ముఖ్యమంత్రి
- కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన సీఎం

3



**మహాత్ముడికి ముఖ్యమంత్రి నివాళి** 10

# అన్ని రంగాల్లో నెం.1గా ఏపీ..అదే మా లక్ష్యం



- పాదయాత్ర ద్వారా సమాజం నుంచి ఎంతో నేర్చుకున్నా
- కూటమి ప్రభుత్వం వచ్చాక యువతకు 4లక్షల ఉద్యోగాలు కల్పించాం
- అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత
- పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు
- సీఎస్ఆర్ తరహాలో పరిశోధనలకు కూడా పరిశ్రమలు నిధులివ్వాలి
- కాకినాడ జేఎన్టీయూలో హలో లోకేష్ పేరిట విద్యార్థులతో యువనేత ముఖాముఖి

6

## iGOT కర్మయోగి పోర్టల్‌లో ఏపీ రికార్డ్

### - సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): iGOT కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త జాతీయ రికార్డు సృష్టించింది. దేశంలో కోటి కోర్సుల దరఖాస్తులను పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ విజయాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచుకున్నారు. శుభవార్త! ఐజీఓటీ కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇందులో కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయి. 80 లక్షల మందికి పైగా కోర్సులు పూర్తి చేసుకున్నారు. మొత్తం 4,290 కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యాభివృద్ధి పొందారు. ఇది నిరంతర అభ్యాసం పట్ల ప్రభుత్వ ఉద్యోగుల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్‌డీపీఎస్) ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఈ కర్మయోగి కార్యక్రమం అమలవుతోంది. నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోందని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి
- కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం
- వైసీపీ దుష్ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి
- 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం

10

## టీడీపీలో కార్యకర్తలే హైకమాండ్



- కార్యకర్తలు చెప్పింది పాటిస్తాం
- తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- తలదించుకునే స్థితి నుంచి ఏపీతో పోటీ పడలేమనే స్థితికి తీసుకువచ్చాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం
- తిరుమల లడ్డూపై వైసీపీ డ్రామాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు వాస్తవాలు వివరించాలి
- అందరినీ సంప్రదించి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తాం
- కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్

11

చైతన్యరథం

# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4

- సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి
- జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం
- పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకే సంజీవని ప్రాజెక్టు
- పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి
- గుంటూరు జీజీహెచ్‌లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు సీఎం అభినందన



గుంటూరు (చైతన్యరథం): ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే వచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిదన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కానూరి-జింఖానా మాతా శిశు సంరక్షణ కేంద్ర నిర్మాణం కోసం కాలేజీ పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చగా... ఎక్విప్మెంట్, ఫర్నిచర్ కోసం రూ. 27 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... సమాజంలో ఇంకా మంచి మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారన్నారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడినవాళ్లు జన్మభూమిని మర్చిపోతారు. కానీ మీరంతా చదువుకున్న కాలేజీని గుర్తు పెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అందుకు మీ అందర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు భవిష్యత్‌లో దాని నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం గొప్ప విషయం. మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే మన సంస్కృతి. ఇప్పటి వరకూ పాఠశాలలకు, ఆస్పత్రులకు, దేవాలయాలకు, సత్రాలకు, ఆట స్థలాలకు ఎంతోమంది దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోనూ కనిపించవు. అమెరికాలోనైతే 18 ఏళ్లకే పిల్లలు బయటకు వెళ్లి స్వతంత్రంగా జీవిస్తారు. కానీ మనదేశంలో పిల్లలు ఎంత పెద్దవారైనా జీవితాంతం వారిని తల్లిదండ్రులు కనిపెట్టుకునే ఉంటారు. 1995లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడిసిన్ చేసిన ఎంతో మంది అమెరికా వెళ్లేవాళ్లు. ఇది చూసి చాలామంది నాతో..బ్రెయిన్ డ్రెయిన్ అవుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్రెయిన్ గెయిన్ అవుతుందని వారికి చెప్పానని ముఖ్యమంత్రి గుర్తుచేశారు

## పేదల అభ్యున్నతి కోసం పీ4

నేను జన్మభూమి కార్యక్రమానికి పిలుపునిచ్చినప్పుడు ఎంతోమంది ప్రవాసాంధ్రులు తాము పుట్టి పెరిగిన ఊరికి సాయం చేసేందుకు ముందు కొచ్చారు. మనందరం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కుటుంబాల్లో పుట్టినవారమే. అవకాశాలు అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదిగాం. రహదారులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి పీపీపీ మోడల్ సరైందని కేంద్రం భావిస్తోంది. అయితే ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. అందుకే పేదల అభ్యున్నతి కోసం నేను పీ4 తీసుకొచ్చాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. చదువు అనేది గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలామ్.. దాతల ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. పీ4 కార్యక్రమం లక్ష్య సాధనలో 50 శాతం రీచ్ అయ్యాం. 10 లక్షల 42 వేల మందిని లక్షా 2 వేల మంది దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## దాతృత్వం గొప్పది

గుంటూరు మెడికల్ కాలేజీలో చదివిన వారిలో 8 మందికి పద్మశ్రీలు రావడం గొప్ప విషయం. మన రాష్ట్రంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ తర్వాత ఏర్పాటైన రెండవది గుంటూరు మెడికల్ కాలేజీనే. జీజీహెచ్‌లో మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని 2,69,245 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 600 బెడ్లు ఈ బ్లాకులో ఉన్నాయి. ప్రసూతి విభాగంలో 300 బెడ్లు, పీడియాట్రిక్స్ విభాగంలో 200 బెడ్లు, ఇక NICU, SICU, PICU వంటి విభాగాల్లో మిగిలిన బెడ్లు ఉన్నాయి. నిర్మాణం కోసం డాక్టర్ గవిని ఉమాదేవి రూ.22 కోట్లు, నళిని-వెంకట్ తేళ్ల రూ.8 కోట్లు, వాసిరెడ్డి రమాదేవి-కొండ్రగుంట వెంకట్రావు రూ. 4.32 కోట్లు, మొవ్వ వేదవతి-వెంకటేశ్వరరావు రూ. 4.04 కోట్లు, డాక్టర్ తేలికిచర్ల-గుడిమెడ కుటుంబాలు రూ. 3.60 కోట్లు, డాక్టర్ లక్ష్మీ-చౌదరి గంగ రూ.3.40 కోట్లు, బీనా నూతక్కి-గోపాలరావు రూ.3.20 కోట్లు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు ఈ బ్లాక్ నిర్మాణంతో పాటు... గతంలో రూ.35 కోట్లను వెచ్చించి ఆడిటోరియం నిర్మించారు తులసీ సీడ్స్ సహా పలువురు దాతలు ముందుకొచ్చారు. గుంటూరు ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకూ విరాణాలు సేకరించి పనులు పూర్తి చేస్తున్నారు. నాట్కో కూడా 2017-18లో రూ. 47 కోట్లు , ఈ ఏడాది రూ.18 కోట్లు, క్యాన్సర్ చికిత్సకు రూ.18 కోట్లు, ఇతరత్రా అవసరాలకు రూ.12 కోట్లు ఖర్చు చేశారు. అలాగే గుంటూరులో మిలీనియమ్ బ్లాక్ కోసం రూ.16 కోట్లు, విశాఖ ఏయూ మెడికల్ కాలేజీ బ్లాక్ నిర్మాణం కోసం రూ.60కోట్లు, కాకినాడ ఆస్పత్రికి రూ.40 కోట్లు, కర్నూలు మెడికల్ కాలేజీకి రూ, 20 కోట్లు ఖర్చు చేయడం అభినందనీయమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## మేటి నగరంగా అమరావతి

అమరావతి నూతన గ్రీన్ ఫీల్డ్ నగరంగా అవతరిస్తోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సర్వేలో స్పష్టం చేసింది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం తయారవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో మనం ముందుకెళుతున్నాం. రాజధానికి అంత భూమి ఎందుకు, 100 ఎకరాల్లో సచివాలయం కట్టేస్తే చాలని ఎంతోమంది అన్నారు. కానీ జాతికి గుర్తింపు లభించాలన్నా, అన్ని ప్రాంతాలతో సమానంగా మనం ఉండాలన్నా అభివృద్ధి చెందాలి. కర్ణాటక రాష్ట్రానికి బెంగళూరు, తమిళనాడుకు చెన్నై , తెలంగాణకు హైదరాబాద్ నగరాలున్నాయి. మనం అమరావతిని చిన్న నగరంగా వదిలేస్తే ఆర్థిక వ్యవస్థలో వెనకబడతాం. అందుకే హైదరాబాద్ కంటే మెరుగైన నగరం కట్టాలని నిర్ణయించాం. ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయి. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంది... మరి ఇండియాలో ఏముందని అడిగే వారికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉందన్నదే మన సమాధానం. ఆనాడు సైబరాబాద్ నిర్మించాం. నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు ఇళ్లలో కరెంటే ఉండేది కాదు. ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. 1999లో నాటి అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్ రంగంలో మన దేశం నెంబర్ వన్‌గా ఉండటం గర్వకారణం. అమెరికాలో కూడా నాలుగు గ్రిడ్‌లు ఉండగా... ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్ , విండ్, పంప్డ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు ఎలా మారతాయో మీరే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ ఉంటుంది. పొల్యూషన్ మాటే వినపడదు. 1995లో ఐటీని, 2000లో బయో టెక్నాలజీని ప్రమోట్ చేశాము. ఆనాడు జీనోమ్ వ్యాలీకి భూములిచ్చి ప్రోత్సహించగా ఆ తర్వాత కాలంలో భారత్ బయోటెక్ కొవిడ్ వ్యాక్సిన్ అక్కడి నుంచే తయారు చేసిందని సీఎం చెప్పారు.

## రాష్ట్రమంతటా సంజీవని

టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టు అయింది. త్వరలో రాష్ట్రమంతటా విస్తరించి రోల్ మోడల్‌గా మారుస్తాం. కుప్పంలో 70 వేల మందికి క్లినికల్ టెస్టులు చేశాం. 2026లో డిజిటల్ హెల్త్ రికార్డులు చేయడమే కాకుండా 72 లక్షలమంది రోగుల డేటా తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. నేడు కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్‌స్టార్ హోటళ్లను మించి పోతున్నాయి. రోగి చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది. త్వరలో ఎయిర్ అంబులెన్స్‌లు వస్తున్నాయి. 2026లో డ్రోన్ అంబులెన్స్ తీసుకు రావాలని అనుకుంటున్నాం.ప్రవాసాంధ్రులు అమెరికా నుంచి వర్చువల్‌గా లేక ఇక్కడికి వచ్చినప్పుడు కానీ పేషెంట్లకు ట్రీట్ మెంట్ చేసి, మెరుగైన వైద్య సేవలకు తగిన సూచనలు చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ సహా పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.






# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

- ఇన్నోవేషన్లను ప్రోత్సహిస్తున్నాం
- స్టార్టప్ కంపెనీలకు అండగా ఉంటున్నాం
- నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్
- విద్యార్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు
- కుప్పంలోని ఆగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టిన ముఖ్యమంత్రి
- కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన సీఎం



కుప్పం (చైతన్యరథం): విద్యార్థులు వినూత్నంగా ఆలోచించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వినూత్న ఆలోచనలకు భవిష్యత్ కాలంలో మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వినూత్నంగా ఆలోచన చేసేవారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని... యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుప్పం నియోజక వర్గానికి శుక్రవారం చేరుకున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి 5వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా ఆగస్త్య విద్యాచల్ అకాడమీ శిక్షణ ఇవ్వనుంది. ఆధునిక,శాస్త్రీయ శిక్షణా కేంద్రంగా అగస్త్య విద్యాచల్ అకాడమీకి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. DIETలు, బ్లాక్ రిసోర్స్ సెంటర్లు, లైవ్ ఇంటరాక్షన్ కోసం టూ వే బ్రాడ్ కాస్ట్ స్టూడియోలతో అత్యాధునిక ఏర్పాట్లు ఈ టీచర్ ట్రైనింగ్ సెంటర్లో చేశారు. అకాడమీలోని శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ట్రైనింగ్ సెంటరుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అకాడమీ ప్రాంగణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మించేలా ప్రణాళికలను ఆగస్త్య అకాడెమీ సెంటర్ సిద్ధం చేసింది. ప్రస్తుతం 240మందికి అకామిడేషన్ సౌకర్యం కల్పిస్తుండగా... దీన్ని మరింత విస్తరిస్తూ ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ నిర్మాణాలు చేపట్టింది. ఇదే ప్రాంగణంలో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కలిగించేలా విజిటర్స్ సెంటర్ రూపకల్పన చేసినట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

## ట్రైనింగ్ పరిశీలన... విద్యార్థులతో ముఖాముఖి

శిక్షణ తీసుకుంటున్న టీచర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించారు. రకరకాల కిట్లతో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధన ఏ విధంగా చేయాలనే అంశంపై శిక్షణ తీసుకుంటున్నట్టు సీఎంకు టీచర్లు వివరించారు. ఆ తర్వాత అలాగే ఆగస్త్య విద్యాచల్ అకాడెమీలోని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అకాడెమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాలపై అందిస్తున్న శిక్షణపై వీడియో ప్రదర్శనను విద్యార్థులమధ్యలో కూర్చొని ముఖ్యమంత్రి చూశారు. ఈసందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఈ సంస్థ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్‌తో తనకు 25ఏళ్ల నుంచి పరిచయం ఉందన్నారు. మంచి ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తానని నాతోచెప్పారు...నేను అంగీకరించాను. 25ఏళ్లుగా ఈ అకాడమీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఇండియాలో ప్రముఖ సెంటర్‌గా పేరు తెచ్చుకుంది. స్వచ్ఛమైన వాతావరణంలో ఈ అకాడెమీ ఏర్పాటైంది. ఈ అకాడెమీలో చేపడుతున్న విధానాలే ఏపీ ఫ్యూచర్ విధానాలు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## భవిష్యత్తును విద్యార్థులు అంచనా వేయాలి

విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి... భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో భవిష్యత్ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు... ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి... విద్యుత్ కొనుగోళ్ల ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పాన్ని ప్రయోగశాలగా చూస్తాను... ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలను తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లను తెచ్చాం... నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడెమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు. అంతకు ముందు కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి హారతి ఇచ్చారు.












చైతన్యరథం

## చేరువలో తమిళనాడు, కర్ణాటక..

# టూరిజానికి ట్రై జంక్షన్ కుప్పం

- అధునాతన నైపుణ్యాల శిక్షణా కేంద్రంగా నవదిశ సెంటర్
- అన్ని రంగాల్లో నియోజక అభివృద్ధే ధ్యేయం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- రాష్ట్రంలో తొలి కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను కుప్పంలో ప్రారంభించిన సీఎం
- కుప్పంలో మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కుంగుంది బౌల్డరింగ్ పార్క్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రణాళికా బద్ధంగావెళ్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. కుప్పంలో తొలి రోజు పర్యటనలో భాగంగా... శుక్రవారం కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని నవదిశ కేంద్రంలో ఏర్పాటు చేసిన హిందాల్కో-ఆదిత్య బిర్లా గ్రూప్-కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ భాగస్వామ్యంతో మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ పని చేయనుంది. మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా 2500 కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే సుమారు 20వేల మంది యువతకు నైపుణ్యం, సాధికారత లభించేలా మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పని చేయనుంది. సీఎం చొరవతో సంబల్‌పూర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తరహాలోనే కుప్పంలో మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేశారు. కుప్పంలో ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్నోవేషన్ గేట్ వేగా నవదిశ కేంద్రం వ్యవహరించనుంది. ఆదిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా వచ్చే మూడేళ్లలో 1000 మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించనున్నారు. అలాగే 700 మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలను రూపొందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూర్టీ, రోబోటిక్స్, మెకట్రానిక్స్, ఫ్యాషన్ టెక్నీషియన్, ఐటీ ల్యాబ్, తదితర కోర్సుల్లో ఆదిత్య బిర్లా మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నైపుణ్య శిక్షణ ఇవ్వనుంది.

నవదిశ కేంద్రంలోని సేవలు అందించే వారితో సీఎం మాట్లాడారు. ఏయే రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు చేసిన వారికి ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన నైపుణ్యాలు అందించాలని సీఎం ఆదేశించారు. వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న కుప్పాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పని చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఫ్యాషన్ టెక్నీషియన్ కోర్సులో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులతో సీఎం ముచ్చటించారు.

### ఆఫీస్ స్పేస్ లేని వారికి బాసటగా కో-వర్కింగ్ స్పేస్

ఇక ఇదే నవదిశ కేంద్రంలో కో-వర్కింగ్ స్పేస్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైస్పీడ్ ఇంటర్నెట్, ఏసీ, ప్యాంట్రీ, స్టోరేజ్ వసతులతో 50 మంది పని చేసుకునేలా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ను రూపొందించారు. ఇదే కాకుండా అదనంగా 40 మంది చదువుకునేలా లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ సహకారంతో రూ.1 కోటి వ్యయంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటైంది. మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కో-వర్క్ స్పేస్ సెంటర్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓవైపు నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడంతో పాటు... ఆఫీస్ స్పేస్ లేని వారికి.. వర్క్ ఫ్రం హోం చేసుకునే వారికి బాసటగా కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ ప్రారంభించామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో తొలి సారిగా ఈ తరహా సెంటర్ కుప్పంలో ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

- (మిగతా వివరాలు 5లో)










# చేరువలో తమిళనాడు, కర్ణాటక..

# టూరిజానికి ట్రై జంక్షన్ కుప్పం







*(4వ పేజీ తరువాయి)*

## కుప్పంలో పర్యాటకులను ఆకట్టుకునేలా టూరిజం అభివృద్ధి

అంతకు ముందు కుప్పం రూరల్ మండలంలో వివిధ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. కుప్పం మండలంలోని కంగుంది హెరిటెజ్ విలేజ్-బౌల్డరింగ్ పార్కును ప్రారంభించారు. రూ.35 లక్షల వ్యయంతో హెరిటేజ్ విలేజ్-బౌల్డరింగ్ పార్కును డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ ఏర్పాటు చేసింది. బౌల్డరింగ్ పార్కులో ఏర్పాటుచేసిన ట్రెక్కింగ్ బౌల్డర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. అలాగే ట్రెక్కింగ్ పై యువతకు శిక్షణ ఇస్తున్న విదేశీ ట్రైనర్లతో సీఎం మాట్లాడారు. బౌల్డరింగ్ పార్కుపై భాగంలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోం స్టేలు, టెంట్ అకామిడేషన్లల్లో ఉన్న వసతులను ముఖ్యమంత్రి పరిశీలించారు. కంగుంది హెరిటెజ్ విలేజీలో 32 హోం స్టేలు, 9 టెంట్ అకామిడేషన్లను అందుబాటులోకి తెచ్చారు. పర్యాటలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రం నుంచి పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా... తమిళనాడు, కర్ణాటకకు సమీపంలో కుప్పం ఉండడంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే వివిధ రకాల కళాకృతులు, పురాతన గోడ చిత్రాలను సీఎం పరిశీలించారు. డిస్కవర్ కుప్పం పేరుతో ఏర్పాటు చేసిన టూరిజం వెబ్ సైట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ. 4.85 కోట్ల ఏపీఎస్బీసీఎల్ సీఎస్సార్ నిధులతో కుప్పం పర్యాటక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కుప్పం పర్యాటక అభివృద్ధికి సంబంధించి ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ అధికారులు ఆ మొత్తానికి ముఖ్యమంత్రికి చెక్కును అందించారు. వీటితో పాటు నూతనంగా నిర్మించిన పున్నమి రిస్టార్ట్సను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ రిసార్ట్స్ లో 18 లగ్జరీ రూంలు, యాంఫీ థియేటర్, మీటింగ్ హాల్, రెస్టారెంట్ ఉన్నాయి. అలాగే ఇదే ప్రాంగణంలో హిల్ వ్యూ కేవ్‌ను కూడా సీఎం ప్రారంభించారు. కొండ కింద నుంచి కుంగుంది బౌల్డర్ హిల్ వరకు కాలి నడకనే సీఎం పర్యటిం చారు. కొండ కింద నుంచి ఇరువైపులా గోడలకు ఉన్న చిత్రాలను పరిశీలించుకుంటూ కొండ ఎగువ భాగం వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ డి.ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ డిప్యూటీ చైర్మన్ మునిరత్నం నాయుడు సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు.






















# అన్ని రంగాల్లో నెం.1గా ఏపీ.. అదే మా లక్ష్యం

- పాదయాత్ర ద్వారా సమాజం నుంచి ఎంతో నేర్చుకున్నా
- కూటమి ప్రభుత్వం వచ్చాక యువతకు 4లక్షల ఉద్యోగాలు కల్పించాం
- అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత
- పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు
- సీఎస్ఆర్ తరహాలో పరిశోధనలకు కూడా పరిశ్రమలు నిధులివ్వాలి
- కాకినాడ జేఎన్టీయూలో హలో లోకేష్ పేరిట విద్యార్థులతో యువనేత ముఖాముఖి

కాకినాడ(చైతన్యరథం): అన్నిరంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను నెం.1గా నిలబెట్టాలన్నదే మా లక్ష్యం.. అందులో విద్యార్థులంతా భాగస్వాములయ్యేలా వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే నాధ్యేయం.. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాష్ట్రవిద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాకినాడ జేఎన్టీయూలోశుక్రవారం హలో లోకేష్ పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలిచ్చారు. కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసిఇ 3వ సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ జీవితంలో మనం కొన్ని నిర్ణయాలు తీసుకుంటాం, ఆ నిర్ణయాలే మన జీవితాన్ని మారుస్తాయన్నారు. పాదయాత్ర నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. రాష్ట్రంలో కోట్లాది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను తెలుసుకునే అవకాశం లభించింది. పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నా. నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది. ఇకపై నెలకు ఒకసారి విద్యార్థులను కలవాలని భావిస్తున్నాను. దీనిద్వారా విద్యార్థుల ఆకాంక్షలు, మనోగతాన్ని తెలుసుకునే అవకాశం కలుగుతుంది. మీరు అద్భుతమైన ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. సమస్యలు చెప్పారు. మీ ఫీడ్ బ్యాక్ సీరియస్‌గా తీసుకుంటాం. మీ సలహాలు కరిక్యులమ్ ఇంప్రూవ్‌మెంట్‌కు దోహదపడతాయి. ఏ స్థాయిలో ఉన్నా మోరల్ వాల్యూస్ మరువద్దు. నైతికవిలువలు నేర్పించేందుకు చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించాం. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సదుపాయాలు తీసుకోవడం లేదు. అమ్మకు చెప్పలేని పని మనం చెయ్యకూడదు అని గొప్పమాట చెప్పారు. అది సింపుల్, పవర్ పుల్ మాట అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

## విద్యార్థుల ప్రశ్నలు - లోకేష్ సమాధానాలు

*శ్రావ్య, సివిల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థిని:* **మా గోదావరికి ప్రతీ సంవత్సరం వరదలు వస్తూ ఉంటాయి. ప్రభుత్వం వరద సహాయ చర్యలు చేపడుతుంది. స్టూడెంట్స్‌గా మేము ఏమన్నా చేయగలమా? మా గోదావరిపై మీ ఆలోచనలు చెప్పండి?**

*నారా లోకేష్:* దేశంలోనే ఉభయగోదావరి జిల్లాలు ధాన్యాగారంగా పేరొందాయి. ఆక్వాలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాయి. అయితే స్థిరమైన అభివృద్ధి సాధించడం అవసరం. గత 18నెలలుగా రాష్ట్రానికి అనేక పెట్టుబడులు వస్తున్నాయి. ఆ వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. డిజైన్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ వంటివి ముఖ్యం. డిజిటల్ ట్విన్స్ ద్వారా వరదలను ముందుగా పసిగట్టే సాంకేతికతలపై దృష్టిసారించాలి. ఆక్వాలో ప్రపంచంలో నెం.1 స్థానంలో ఉన్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా కొత్త మార్కెట్లను వెతుకున్నాం. సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలు పరిష్కరించే దిశగా విద్యార్థులు పరిశోధనలపై దృష్టిపెట్టాలి.

*యువరాజ్, బిటెక్, 2వ సంవత్సరం:* **సర్, మీరు ఇంజనీరింగ్‌లో రికార్డులు, అసైన్మెంట్‌లు మీరే రాసారా? ఎవరితో నైనా రాయించారా? మీ వైవా ఎలా జరిగింది?**

*నారా లోకేష్:* నేను యుఎస్ కార్నెగీ మెల్లన్ కళాశాలలో ఇంజనీరింగ్ చేశా. అటెండెన్స్, హోం వర్క్, క్లాస్ పార్టిసిపేషన్ వంటి అంశాలకు విభాగాల వారీగా అక్కడ మార్కులు ఇస్తారు. మాకు వేరేవాళ్లతో రాయించే విధానం లేదు. ఎంత నేర్చుకున్నాననే విషయంపైనే నేను దృష్టిపెట్టాను. నేను బట్టీ పట్టే టైప్ స్టూడెంట్‌ను కాదు. క్రిటికల్ ఎనలిటికల్ థింకింగ్ పై దృష్టిపెట్టాను. విద్యామంత్రిగా కూడా అలాగే ఆలోచిస్తున్నా. వేరేవాళ్ల పేపర్ చూసి రాయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు. ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న ఏఐ మిమ్మల్ని ఇంప్రూవ్ చేస్తుంది. కానీ దానిపైనే పూర్తిగా ఆధారపడటం సబబుకాదు. మీ ఆలోచన శక్తిని, సృజనాత్మకతను వదులుకోవద్దు.

*ఐశ్వర్య, 3వ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్:* **యుపిలో కుంభమేళా ఘనంగా నిర్వహించారు. మీరు కూడా అక్కడకు వెళ్లారు. అక్కడ ఎలా నిర్వహించారు? రాబోయే గోదావరి పుష్కరాలు ఎలా చేయబోతున్నారు?**

*నారా లోకేష్:* ఒక ధార్మిక కార్యక్రమానికి కోట్లాది మంది వచ్చినపుడు క్రౌడ్ మేనేజ్‌మెంట్, క్రౌడ్ మూమెంట్ పర్యవేక్షణ చాలా ముఖ్యం. కుంభమేళా సమయంలో అక్కడి ప్రభుత్వం అద్భుతంగా చేసింది. ఘాట్లన్నింటినీ డిజిటల్ ట్విన్‌తో అనుసంధానించారు. క్రౌండ్ మేనేజ్‌మెంట్ ఎలా చేయాలో అక్కడ చూశాం. గతంలో రాజమండ్రి పుష్కరాల సమయంలో దురదృష్టవశాత్తు తొక్కిసలాట జరిగి పలువురు చనిపోయారు. వచ్చే ఏడాది ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే సివిల్ వర్క్స్ స్టార్ట్ చేశాం. పుష్కర ఘాట్లలో క్రౌడ్ మేనేజ్‌మెంట్, సౌకర్యాలపై ఎప్పటికప్పుడు తెలుసుకునేలా జేఎన్టీయూ ద్వారా డిజిటల్ ట్విన్ ప్రాజెక్టును తయారు చేయాల్సిందిగా జేఎన్టీయూ మేనేజ్మెంట్‌కు విజ్ఞప్తిచేస్తున్నా.

*సాయిప్రకాష్, బి.టెక్ 3వ సంవత్సరం:* **సార్ నేను పిఠాపురం పవన్ కళ్యాణ్ తాలూకా...మీరు, పవన్ కళ్యాణ్ ఎక్కడ కలిసినా సొంత అన్నాదమ్ముల్లా కలిసిపోతారు.. మీరు మొదటి సారి ఎప్పుడు కలుసుకున్నారు... మీ ఇద్దరి మధ్యా ఎటువంటి బాండింగ్ ఉంది?**

*నారా లోకేష్:* 2014 ఫలితాల తర్వాత తొలిసారి హైదరాబాద్‌లో ఫస్ట్ టైమ్ పవనన్నను కలిశా. జీవన ప్రయాణంలో ఎంతోమందిని కలుస్తుంటాం. కొందరి కలయిక ప్రత్యేకంగా నిలచిపోతుంది. చంద్రబాబును రిమాండ్‌లో పెట్టినపుడు పవనన్న వచ్చాడు. అక్కడ మాట్లాడుకున్నాం. తర్వాత థార్ వాహనంలో ఎక్కాం. ముందు పవనన్న, నా పక్కన బాలయ్యబాబు కూర్చున్నారు. నేను చాలా టెన్షన్‌గా ఫీలయ్యాను. ఆ రోజు పవనన్న మమ్మల్ని పలకరించి, కుటుంబానికి అండగా నిలబడిన విధానం జీవితాంతం గుర్తుపెట్టుకుంటా. మంచిగా ఉన్నపుడు అంతా మనవద్దకు వస్తారు. కష్టకాలంలో తక్కువమంది మాత్రమే అండగా ఉంటారు. ఎవరైతే కష్టకాలంలో మన వెంట నిలబడతారో... అటువంటి వారిని జీవితాంతం గుర్తుపెట్టుకోవాల్సిన బాధ్యత యువతపై ఉంది.

*చాందిని, బిటెక్ విద్యార్థిని:* **సర్, ఎప్పటి నుండో నాకు ఒక ప్రశ్నఉంది.. మనం ఎంత ఎదిగినా కులం, మతం, ప్రాంతం అనే చట్రాల్లో ఇరుక్కొని పోతున్నాము.. వీటిపై మీ అభిప్రాయం ఏమిటి?**

*నారా లోకేష్:* కొందరు వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం మనమధ్య డివిజన్ తెస్తున్నారు. ఏ కుటుంబంలో పుట్టడం అన్నది దేవుడు నిర్ణయిస్తారు. మనందరిపైన పవిత్ర బాధ్యత ఉంది. మనుషులుగా మనపై కొంత సామాజిక బాధ్యత ఉంది. భారత ప్రజాస్వామ్యం ఇతర దేశాలకంటే చాలా గొప్పది. దేశానికి మనవంతు సేవలందించాలి. మాది చిన్న కుటుంబం. మా ఇంట్లో మేమంతా కలిసే ఉంటాం. మేం అయిదుగురు కుటుంబ సభ్యులం. మాకు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలు లేవు. మావి అన్నీ ఉమ్మడి ఆస్తులే. మేమంతా ఒక్కటిగానే ముందుకు సాగుతాం. అదే భారతీయ సంస్కృతి, కుటుంబ వ్యవస్థ గొప్పదనం. ఏఐ, యూ ట్యూబ్, టిక్‌టాక్ లాంటి సాంకేతికతలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భర్తీచేయలేవు. ఇతరుల నుంచి నేర్చుకోవడం చాలా ముఖ్యం.

*దిలీప్ కుమార్, పెట్రోలియం ఇంజనీరింగ్, 3వ సంవత్సరం:* **లెర్నింగ్ ఎక్సలెన్స్ అవుట్‌కమ్స్ కోసం ప్రాథమికస్థాయిలో మీరు లీప్ ప్రోగ్రామ్ ను అమలుచేస్తున్నారు. సింపుల్ లోకాస్ట్ మోడల్‌లో ఇంజనీరింగ్ కాలేజీల్లో లీప్ నమూనాలోనే డిజైనింగ్, టెస్టింగ్, ఇనిస్టిట్యూషనలైజ్ మోడల్ అమలు చేయగలరా?**

*నారా లోకేష్:* ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ఇండస్ట్రీ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కరిక్యులమ్ రూపొందించి స్కిల్ గ్యాప్‌ను భర్తీచేస్తున్నాం. స్కిల్ గ్యాప్ ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల్లో ఉంది. దీనిని భర్తీ చేయడంలో ఇండస్ట్రీది కూడా ముఖ్యమైన పాత్ర. రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు ఏం అవసరమో ఇప్పటినుంచే చెబితే అందుకు తగ్గట్టుగా కరిక్యులమ్ రూపొందిస్తాం. బ్లూ కాలర్ వర్కర్లకు కావాల్సిన స్కిల్స్ నేర్పిస్తాం. ల్యాబ్ లు కూడా చాలా ముఖ్యం. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఇటువంటివి అన్ని యూనివర్సిటీల్లో ఏర్పాటుచేస్తాం.

- (మిగతా వివరాలు 7లో)

# అన్ని రంగాల్లో నెం.1గా ఏపీ.. అదే మా లక్ష్యం

(6వ పేజీ తరువాయి)

పెట్రోలియం, ఆక్వా, గ్రీన్ హైడ్రోజన్ బేస్డ్‌గా ఇక్కడ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం. ప్రతి వర్సిటీలో అక్కడ వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా అవసరమైన ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశోధనలు చాలా అవసరం. భారతదేశ వ్యాప్తంగా రిసెర్చి కొరతగా ఉంది. కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను దావోస్‌లో కలిసినపుడు సిఎస్ఆర్ ఫండ్స్ తరహాలో ఆర్ అండ్ డి పై కొంత పర్సంటేజిని పరిశ్రమలు యూనివర్సిటీలకు కేటాయించాలని కోరాను. నాలుగు నెలల క్రితం ఆస్ట్రేలియా పర్యటన చేశాను. అక్కడ గ్రిఫిత్ వర్సిటీ స్పోర్ట్స్ పైన, జేమ్స్ కుక్ ఆక్వా రంగంలో ప్రత్యేక పరిశోధనలు చేస్తున్నాయి. సోలార్ సెల్ టెక్నాలజీ 90శాతం నార్త్ సౌత్ వేల్స్ వర్సిటీలో అభివృద్ధి చేస్తున్నారు. మనరాష్ట్రంలో క్లస్టర్డ్ బేస్డ్ రిసెర్చి అవసరం. ఇందుకు అవసరమైన ప్రత్యేక ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం.

*కౌశిక్, బిటెక్ 3వ సంవత్సరం:* **కాలేజీ బంక్ ఎప్పుడన్నా కొట్టారా? కొడితే ఎక్కడకి వెళ్లేవారన్నా?**

*నారా లోకేష్:* నేను చదువుకున్న అమెరికన్ ఎడ్యుకేషన్ సిస్టమ్ విభిన్నమైంది. అక్కడ అటెండెన్స్‌కు 5శాతం మార్కులు ఉంటాయి. కాలేజి అయ్యాక క్యాంటీన్‌లో జీవిత అనుభవాలను కెఫెటేరియాలో మాట్లాడుకుని పంచుకునేవాళ్లం. నేను పెద్దగా క్లాసులకు బంక్ కొట్టలేదు. నాకు 90శాతం అటెండెన్స్ ఉండేది. బ్రాహ్మణి మాత్రం 100 శాతం అటెండెన్స్. క్లాసు అయిన తర్వాత మిత్రులతో సుహృద్భావమైన చర్చలు జరిగితే భవిష్యత్తుకు ఉపయోగపడతాయి.

*కీర్తి, కెమికల్ ఇంజనీరింగ్ 2వ సంవత్సరం:* **ఏపీ అభివృద్ధిలో కెమికల్ ఇంజనీరింగ్‌ను ఎలా ఉపయోగించుకుంటారు?**

*నారా లోకేష్:* క్లస్టరైజేషన్ విధానం ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అక్కడ వాతావరణానికి అనుకూలమైన పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన ఎకోసిస్టమ్ కల్పిస్తాం. తాజాగా అనకాపల్లిలో ప్రత్యేకమైన క్లస్టర్ అభివృద్ధి చేస్తున్నాం. నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివాను. నాకు కెమికల్ ఇంజనీరింగ్‌పై పెద్ద అవగాహన లేదు. అయితే క్లస్టర్ బేస్డ్ కెమికల్ ఫార్మా సంస్థను ఏపీలో ఏర్పాటు చేస్తాం.

*అడ్డూరి ఆలయశ్రీ,బి.టెక్ విద్యార్థిని:* **నేను ఈ ఏడాది ఇంజనీరింగ్ పూర్తిచేస్తున్నాను. ఎలా జాబ్ సంపాదించాలి. కౌశలం వంటి ప్రోగ్రామ్ మాకు ఎలా ఉపయోగపడుతుంది?**

*నారా లోకేష్:* ఏపీలో నైపుణ్యం పోర్టల్ ద్వారా సప్లయ్ – డిమాండ్ ఆగ్రిగేషన్ చేస్తూ స్కిల్ ఎసెస్‌మెంట్ చేసేలా సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ ఎసెస్‌మెంట్ చేస్తున్నాం. దీనిద్వారా ఇప్పటికే 75 వేలమందిని స్క్రీనింగ్ చేశాం. ఆంధ్రప్రదేశ్‌కు 3 జిపియులు మంజూరు చేస్తామని కేంద్రమంత్రి చెప్పారు, త్వరలో అవి రాష్ట్రానికి వస్తాయి. వీటి ద్వారా స్కిల్స్ పొందిన విద్యార్థులు ఇతర దేశాల్లో కూడా ఉద్యోగాలకు దరఖాస్తు చేయవచ్చు. స్కిల్ ఎసెస్‌మెంట్ యాక్సెస్ ఉంటుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 755 కంపెనీలు ఏపీకి వచ్చాయి. ప్రస్తుతం అవన్నీ



ఒక్కొక్కటిగా గ్రౌండ్ అవుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రిలయన్స్,ఫార్మా, ఆటోమేటివ్, రెన్యువబుల్, తదితర 22సెక్టార్లలో రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చాయి. అయితే ఇది ప్రారంభం మాత్రమే. వ్యవసాయంలో దక్షిణభారతంలో నెం.1గా ఉన్నాం. వ్యవసాయ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఇ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. మా పిల్లలకు ఉద్యోగాలు కల్పించమని ఈ రోజు కూడా ఒక తల్లి అడిగింది. సంక్షేమంతోపాటు ఉద్యోగాల కల్పనకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.

*శ్రావ్య, బిటెక్ 3వ సంవత్సరం:* **సర్.. మీరు, సీఎం దావోస్ వెళ్లారు కదా.. అసలు అక్కడ కేవలం చర్చలేనా? పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనకు ఎన్ని హామీలు వచ్చాయి, ఎన్ని లోకల్ వాళ్లకు అవకాశం ఇస్తాయి?**

*నారా లోకేష్:* మన ప్రత్యేకతలు, అనుకూలతలను చెప్పు కోవడానికి దావోస్ ఒక అద్భుతమైన చర్చా వేదిక. రాష్ట్రంలో కొత్తగా క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రవేశపెడుతున్నాం.ఎకో సిస్టమ్ ఎలా బిల్డ్ చేయాలనే విషయమై 20మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చించాం.దావోస్‌లో నేను 20సెషన్స్‌కు హాజరయ్యా. పాలసీ మేకర్లు లెర్నర్లుగా ఉండాలి. దావోస్ వివిధ రంగాల నిపుణులను కలవడానికి ఉద్దేశించింది. గత ఏడాది కాగ్నిజెంట్ సిఇఓ రవిని కలిసి ఏపీకి రావాలని కోరాను. 11 నెలల 15రోజుల తర్వాత విశాఖలో ఆ సంస్థ డెవలప్‌మెంట్ సెంటర్‌కు శంకుస్థాపన చేశాం. వచ్చే ఏడాదికి కొన్ని ప్రధాన భవనాలు సిద్ధం అవుతాయి. దావోస్ సదస్సు ఎంఓయులు చేసుకోవడానికి కాదు. 1995 నుంచి రాష్ట్రం తరపున అటెండ్ అవుతున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ పరిశ్రమల ద్వారా ఇప్పటివరకు 4లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఇందులో 80 శాతం స్థానికులకు వచ్చాయి. మా ఎజెండా 20లక్షల ఉద్యోగాలు... పెట్టుబడుల ఆకర్షణ ద్వారా లక్ష్యాన్ని చేరుకుంటాం.

*అహల్య, బి.టెక్ విద్యార్థిని:* **మీరు ఎప్పుడైనా ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూకి అటెండ్ అయ్యారా? మీరు ఎదుర్కొన్న క్లిష్టమైన ఇంటర్వ్యూ ఏంటి? విభిన్న టెక్నాలజీలను మన వర్సిటీల్లో ఏవిధంగా ప్రవేశపెడతారు?**

*నారా లోకేష్:* మనవద్ద ఉన్న వర్సిటీల్లో కూడా డిఫరెంట్ స్కిల్స్ ఉన్నాయి. రాష్ట్రంలో యువత కోసం వర్టికల్ అండ్ హారిజంటల్ ఇంటిగ్రేషన్‌పై దృష్టిపెట్టాం. మొదటిది వర్టికల్.. పరిశ్రమకు అవసరమైన అనుబంధ పరికరాలు తయారుచేసే యూనిట్లన్నీ ఒకచోట ఉండేలా చర్యలు చేపడుతున్నాం. రెండోది హారిజంటల్.. టెస్టింగ్, పరిశోధన వంటి అంశాలపై దృష్టిపెడుతున్నాం. అయితే ఓవర్ నైట్ ఇవన్నీ చేయలేం. నేను కార్నెగి మెల్లన్‌లో చదివి, వరల్డ్ బ్యాంక్ లో ఉద్యోగం చేశా. అక్కడ హానర్ కోడ్ అమలుచేస్తారు. చిత్రంగా ఫైనల్ ఎగ్జామ్ లో ఇన్విజిలేటర్ ఉండరు. ఆ క్రమశిక్షణ స్టాన్‌ఫోర్డ్ లో కూడా ఉంది. అటువంటివి మనం నేర్చుకోవాలి. రెండవది గ్లోబల్ ఎక్స్‌పోజర్. విదేశీ యూనివర్సిటీల నుంచి కల్చరల్ కాంటెస్ట్, ఐడియా ఎక్స్ఛేంజి వంటివి మనం తెలుసుకోవాలి. గ్లోబల్ టాలెంట్ మన రాష్ట్రంలో తయారు చేయాలన్నదే నా ధ్యేయం. నేను 3 ఇంటర్న్ షిప్‌లు చేశా. 2002-03లో జర్మనీ లో పనిచేసినప్పుడు లాంగ్వేజ్ సమస్య ఉంది. అక్కడ సంస్కృతులను అర్థం చేసుకోవడం కష్టంగా ఉండేది.

*అవినాష్, పెట్రోలియం ఇంజనీరింగ్:* **విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టేషన్ ఇబ్బందిగా ఉంది. రద్దీవల్ల కాలేజి, స్కూలు పిల్లలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలి. కాకినాడలో ఒక్కొక బెడ్ పై ఇద్దరు ఉంటున్నారు. ప్రైవేటు స్కూళ్లతో పోలిస్తే ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఇంకా వెనుకబడి ఉంటున్నారు?**

*నారా లోకేష్:* ఉచిత బస్సు పథకం ద్వారా పెరిగిన రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచుతాం. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి. ఇన్ ఫ్రా ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. కానీ నిర్వహణ ఇబ్బందిగా ఉంటుంది. స్ట్రిక్ట్ గైడ్ లైన్స్‌తో స్టాండర్డ్స్ మెయింటెన్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచన. గతంలో మందుల షార్టేజి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంకా చేయాల్సింది చాలా ఉంది, చేస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 3శాతం మాత్రమే ఒన్ క్లాస్ -వన్ టీచర్ విధానం ఉండేది. 97శాతం పాఠశాలల్లో ఒకే టీచర్ ఉండేవారు. నేను బాధ్యతలు చేపట్టాక వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తేవాలని నిర్ణయించాం. 30శాతం పాఠశాలల్లో ఇప్పటికే అమలు చేశాం. 16వేల మందిని రిక్రూట్‌మెంట్ చేసి ఇందుకోసం ఏర్పాటు చేసాం. పిల్లలు ఎంతవరకు నేర్చుకుంటున్నారో తెలుసుకునేందుకు ఏఐ టూల్ వాడుతున్నాం. 13లక్షల మంది పిల్లలను ఎఫ్ఎల్ఎన్ విధానంలో పరీక్షించాం. స్థిరమైన పాలసీ, కొనసాగింపు ముఖ్యం. ఇదే విధానాన్ని కొనసాగించి రాబోయే రోజుల్లో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తయారుచేస్తాం.

*విశాల్, కెమికల్ ఇంజనీరింగ్:* **ఇటీవల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు.. గ్రీన్/ రెన్యువబుల్ ఎనర్జీపై మీ పాలసీ ఏంటి?**

*నారా లోకేష్:* రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ దే భవిష్యత్. త్వరలో ఇతర దేశాలకు భారత్ గ్రీన్ అమ్మోనియా సరఫరా చేయబోతోంది. గ్రీన్ పవర్, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులపై మేం దృషిపెట్టాం. ఏపీలో ఎనర్జీ సబ్‌స్టిట్యూట్ తయారు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీలో భారత్ లీడర్‌గా ఉండబోతుంది. ఎనర్జీ మాలిక్యూల్స్ ఎక్స్‌పోర్టర్ గా ఆవిర్భవించబోతున్నాం. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ అమ్మోనియా ఎక్స్‌పోర్టు ప్రాజెక్టును ఇటీవల కాకినాడలో ప్రారంభించాం.

*ప్రసన్న:* **రాష్ట్రంలో ఫార్మసీ అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?**

*నారా లోకేష్:* ఫార్మా సంబంధిత కంపెనీలను రాష్ట్రానికి రప్పించే ఎకో సిస్టమ్ తేవాలి. మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ విశాఖలో చేస్తున్నాం. ఎఎంటిజడ్ అలాంటిదే. గతంలో చంద్రబాబు హైదరాబాద్ కు జీనోమ్ వ్యాలీ తెచ్చారు. అక్కడ పురుడుపోసుకున్న భారత్ బయోటెక్ ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించింది. అదే ఎకో సిస్టమ్ పవర్. అటువంటి ఎకోసిస్టమ్ రాష్ట్రంలో కల్పిస్తాం.

*వాసుదేవ్, బిటెక్ ఫైనలియర్, పెట్రోలియం ఇంజనీరింగ్:* **మేం కొన్ని సమస్యలతో సతమతమవుతున్నాం. ఆయిల్ అండ్ గ్యాస్‌కు సంబంధించి ప్లేస్‌మెంట్స్ రావడం లేదు. ఒఎన్‌జిసి లాంటి కంపెనీలు మమ్మల్ని రిక్రూట్ చేయడం లేదు. ప్రైవేట్ కాలేజ్ వారిని రిక్రూట్ చేస్తున్నారు. మెకానికల్ చదివే వారికి కూడా కోర్ సైడ్ జాబ్స్ రావడం లేదు. పెద్ద కంపెనీలు యూనివర్సిటీ వైపు రావడం లేదు. ప్రైవేటు కాలేజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వండి. ప్రొఫెసర్ పోస్టులు భర్తీచేయండి.**

*నారా లోకేష్:* కెరీర్ గైడెన్స్, కెరీర్ కౌన్సిలింగ్ బాధ్యత వీసీలకు అప్పగించాం. ప్లేస్‌మెంట్స్ బాధ్యత కూడా వారిదే. రాజకీయ ప్రమేయం లేకుండా వీసీలను నియమించాం. రీయింబర్స్‌మెంట్ కాలేజి ఎకౌంట్‌లకే నేరుగా జమచేస్తాం. 2019కి ముందు వ్యవస్థ అమలు చేస్తాం. ఎవరూ ఫీజు కట్టాల్సిన అవసరం లేదు, మేం చెల్లిస్తాం. గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు కూడా కూటమి ప్రభుత్వం క్రమపద్ధతిలో చెల్లిస్తుంది. అది మా బాధ్యత. 4వేల ప్రొఫెసర్ పోస్టులు భర్తీచేయాల్సి ఉంది. న్యాయ చిక్కులను తొలగించి ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటాం. ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రకటిస్తాం.

*తులసి బి.టెక్ 2వసంవత్సరం:* **7వతరగతి నుంచి ఒక డౌట్ ఉంది. ఇంగ్లీషు, తెలుగు మాదిరిగా వ్యవసాయం ఒక సబ్జెక్టు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ కళాశాలల్లో. వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఫీల్డ్ ట్రిప్స్ ఏర్పాటుచేయాలి. ఇన్సూరెన్స్ లపై కూడా రైతులకు అవగాహన కల్పించండి. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఐడియాల కోసం హ్యాకథాన్ నిర్వహించాలి.**

*నారా లోకేష్:* రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఆ పనిలో ఉంది. ఇందులో ఇన్వెస్టర్లు పాలు పంచు కుంటున్నాం. గ్రీన్ మాలిక్యూల్స్ తయారీ వంటి స్టార్టప్స్‌ను ప్రోత్సహిస్తున్నాం. చిన్నవయసులో వ్యవసాయం, ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్‌పై

- (మిగతా వివరాలు 8లో)





# అన్ని రంగాల్లో నెం.1గా ఏపీ.. అదే మా లక్ష్యం







(7వ పేజీ తరువాయి)

అవగాహన అవసరం. అందుకే శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. వ్యవసాయం లాభసాటిగా చేయడంపై దృష్టి సారిస్తున్నాం. మిర్చికి గత ఏడాది ధరలు పడిపోయాయి. సప్లయ్ , డిమాండ్ మ్యాచ్ చేయడంపై దృష్టి పెట్టాం. ప్రజావేదికలో ఏం పంటలు వేయాలనే విషయమై చర్చిస్తున్నాం. 2006లో కుప్పంలో ఒక రైతును కలిశాను. ఆయన 25ఎకరాల్లో లాభసాటిగా వ్యవసాయం చేస్తున్నారు. అందరూ వేసే పంటలు వేయకపోవడమే ఆయన విజయ రహస్యం. లైఫ్ స్కిల్స్, ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్ పై కూడా అవగాహన కల్పిస్తాం. గిట్టుబాటు ధర, ఇన్సూరెన్స్ ఒక భాగం. వాల్యు చైన్, సప్లయ్ డిమాండ్‌ను అనుసంధానించాలి. ప్రపంచానికి కావాల్సిన మామిడి పండించాలి. జపాన్‌లో పండించే ఒకరకం మామిడికి డిమాండ్ ఉంది. ఆక్వాలో ఇప్పటివరకు యుఎస్‌కు అనుగుణంగా ఉత్పత్తులు చేస్తున్నారు. ఇప్పుడు యూరప్ మార్కెట్‌కు అనుగుణంగా ప్రమాణాలు పాటించాలి. క్రాప్ డైవర్సిఫికేషన్ మంచి పరిష్కారం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేయడం ముఖ్యమంత్రి లక్ష్యం.

*కోమలి స్వాతి, 3వసంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్:* **సర్, భారత దేశం డెవలప్ అవుతూనే ఉంది.. కానీ పేదరికం తగ్గటం లేదు కాదా.. ఆదాయ అంతరాలు పెరుగుతూనే ఉన్నాయి.. భూముల విలువ పెరగటమే అభివృద్ధి అనే ఆలోచనలు ఎంత వరకు కరెక్ట్? మీ దృష్టిలో డెవలప్‌మెంట్ అంటే ఏంటి?**

*నారా లోకేష్:* నైతిక విలువలు, ఎథికల్ ఫ్రేమ్ వర్క్ లేకుండా అభివృద్ధికి అర్థంలేదు.ధనవంతులు మరింత ధనవంతులు, పేదలు మరింత పేదలుగా మారడం అన్నది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్య. ఈ అంతరాలను తగ్గించేందుకు ముఖ్యమంత్రి పీ 4 విధానాన్ని తెచ్చారు. గతంలో ఐటి విప్లవంతో ఫార్చ్యూన్ 500 కంపెనీలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ వచ్చింది. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కొత్త సాంకేతికలపై దృష్టిపెట్టాం. మా కృషితో రాష్ట్రానికి డేటా సెంటర్స్ వస్తున్నాయి. ఏఐ, క్వాంటమ్ వంటి సాంకేతికలకు భారత్ కు మంచి అవకాశం.

*ప్రెస్కిల్లా, బి.టెక్ విద్యార్థిని:* **సర్, మీరు పిల్లలకు సోషల్ మీడియా బాన్ చెయ్యాలి అంటున్నారు కదా.. పిల్లలకు ఆటలు, పాటలు వంటి ఇతర సరదాలు లేకుండా అది నిజంగా సాధ్యమేనా? అసలు మనకు గ్రౌండ్స్, లైబ్రరీస్ లేవు కదా? ఎంజాయ్‌మెంట్,ఎంటర్‌టైన్‌మెంట్ ఏం చేస్తారు.**

*నారా లోకేష్:* వయసు ఆధారిత కంటెంట్ యాక్సెస్ ఉండాలన్నది మా ఉద్దేశం. మెటా, గూగుల్, ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలను పిల్లలు ఉపయోగించకుండా చేయడం మా ఆలోచన. ఆ దిశగా కసరత్తు జరుగుతోంది. ఇప్పుడు లైబ్రరీలను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. జిల్లాకు, జోన్‌కు మెగా లైబ్రరీ, అమరావతిలో ప్రతిష్టాత్మక లైబ్రరీ నిర్మిస్తున్నాం. లైబ్రరీలను బలోపేతం చేస్తాం. స్పోర్ట్స్ స్టేడియంలు అభివృద్ధి చేస్తున్నాం. సైబర్ బుల్లింగ్ ప్రమాదకర పరిణామం. 13-16 సంవత్సరాల మధ్యే ఇది జరుగుతోంది. గ్రూప్ ఆఫ్ మినిస్టర్ సమావేశంలో పిల్లలకు సోషల్ మీడియాను దూరంగా ఉంచే విషయమై చర్చించాం. వచ్చే సమావేశాలకు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ప్రతినిధులను రావాలని కోరాం. ఫ్రాన్స్, బ్రిటన్, ఇండియాలోని గోవాలో ఇప్పటికే నిషేధం ఉంది.

*నాగేశ్వరి, తాడేపల్లిగూడెం, ఈసిఇ బిటెక్ ఫైనలియర్:* **చాలా పరిశ్రమలు తెచ్చారు. గోదావరి జిల్లాలకు ఏం చేస్తారు. ఇటీవల మన రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల్లో మా గోదావరి జిల్లాలకు చాలా తక్కువగా వస్తున్నాయి. మాకు రాబోయే పరిశ్రమలు ఏమున్నాయి.. మేము ఎటువంటి స్కిల్స్ నేర్చుకోవాలి?**

*నారా లోకేష్:* అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అన్నిప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. క్లస్టర్డ్ బేస్డ్ అభివృద్ధిలో భాగంగా ఉభయగోదావరిలో గ్రీన్ మాలిక్యూల్స్‌లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. ఆక్వా రీసెర్చిని ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్, కోకోకు మంచి అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ఎకో సిస్టమ్ కు అనుగుణంగా పరిశ్రమలు తెస్తాం.

*కీర్తి, ఎంఎ సెకండియర్, మార్కెటింగ్:* **మేం ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదిగేందుకు ఎటువంటి అవకాశాలు కల్పిస్తారు?**

*నారా లోకేష్:* ఇందుకోసం వైబ్రంట్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. ఆర్‌టిఐహెచ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. యువత జాబ్ సీకర్‌గా కాకుండా జాబ్ క్రియేటర్ గా తయారు కావాలన్నది మా లక్ష్యం. ఏదైనా ప్రయత్నంలో కిందపడటం సహజం. మళ్లీ లేచి పరుగెట్టడం కూడా అంతే ముఖ్యం. నేను 2019లో మంగళగిరిలో 5300 ఓట్లతో ఓడిపోయా. ఆ తర్వాత అయిదేళ్లు కష్టపడ్డా. 3వ అతిపెద్ద మెజారిటీతో 2024లో గెలుపొందాను. చంద్రబాబు ఒక సీరియస్ ఎంటర్‌ప్రెన్యూర్. 4పరిశ్రమలు ప్రారంభించి మూడింటిలో ఆయన ఫెయిలయ్యారు. 4వది హెరిటేజ్‌లో సక్సెస్ అయ్యారు. ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్. విద్యార్థులు మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు, కాకినాడ), పంతం నానాజీ (కాకినాడ రూరల్), ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమండ్రి), యనమల దివ్య (తుని), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ జెఎన్ టియు వైస్ చాన్స్‌లర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్, ఇన్‌చార్జి ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ పి.సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఎన్.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.











# మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం

గుంటూరు జీజీహెచ్‌లో జింఖానా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.











# మహాత్ముడికి ముఖ్యమంత్రి నివాళి



అమరావతి (చైతన్యరథం): మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మహాత్ముడికి నివాళులర్పిస్తూ అంతకు ముందు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానన్నారు. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు.

గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని పిలుపు ఇచ్చారు.

## గాంధీ మార్గం ఆదర్శనీయం

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): జాతిపతి మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. సత్యం, అహింసామార్గాలనే ఆయుధంగా చేసుకుని మన దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహనీయుడు గాంధీ అని మంత్రి లోకేష్ కొనియాడారు. జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు.

# టీచర్లతో సీఎం మాటామంతీ.. విద్యార్థులతో ముఖాముఖి

కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. శిక్షణ తీసుకుంటున్న టీచర్లతో మాట్లాడారు. విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అకాడెమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాలపై అందిస్తున్న శిక్షణపై నిర్వాహకులు వీడియో ప్రదర్శించగా విద్యార్థుల మధ్యన కూర్చొని తిలకించిన ముఖ్యమంత్రి తిలకించారు.





# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి
- కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం
- వైసీపీ దుష్ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి
- 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణలో నేతలకు మంత్రి లోకేష్ సూచనలు



మంగళగిరి (చైతన్యరథం): పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీడీపీ క్యాడర్‌కు రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. టౌన్, వార్డు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం నిర్వహించిన 11వ శిక్షణ తరగతుల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని లోకేష్ స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

### దుష్ప్రచారాల రాజకీయాన్ని ఎదుర్కోండి

2014-19మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా,వాటిని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని లోకేష్ గుర్తుచేశారు. అదే అప్పటి ఓటమికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంచేస్తున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజలకు నేరుగా వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. డోర్ టుడోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. 2019లో అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెట్టామని, కానీ ప్రతిపక్షం దుష్ప్రచార రాజకీయాలతో అధికారంలోకి వచ్చిందని లోకేష్ అన్నారు. ఇకపై అభివృద్ధితోపాటు, తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేసే శక్తులను దీటుగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు.

### కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం

కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యమని లోకేష్ తెలిపారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకుని కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు అలగడం తగదని, ప్రతి ఒక్కరి కష్టాన్ని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం అని, కుటుంబంలో సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

### తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి

గత వైసీపీ ప్రభుత్వం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతకు, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిందని లోకేష్ తీవ్ర విమర్శలు చేశారు.

చేయకూడని పాపాలు చేసి, ఇప్పుడు కూడా తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంచేస్తోందని ఆరోపించారు.వైసీపీ దుష్ప్రచారాలతో నిండిపోయిందని, తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండంతోపాటు ఆ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తెలుగుదేశం కార్యకర్తలదేనని ఆయన స్పష్టం చేశారు.

పార్టీ కోసం ప్రతి కార్యకర్త చేస్తున్న సేవలు, కష్టాలను మై టీడీపీ యాప్ ద్వారా పార్టీకి తెలియజేయాలని సూచించారు.ప్రతిఒక్కరూ తమ మొబైల్‌లో మై టీడీపీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులు పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా మారతాయని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.










# టీడీపీలో కార్యకర్తలే హైకమాండ్

- కార్యకర్తలు చెప్పింది పాటిస్తాం
- తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- తలదించుకునే స్థితి నుంచి ఏపీతో పోటీ పడలేమనే స్థితికి తీసుకువచ్చాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం
- తిరుమల లడ్డూపై వైసీపీ డ్రామా పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు వాస్తవాలు వివరించాలి
- అందరినీ సంప్రదించి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తాం
- కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్

కాకినాడ (చైతన్యరథం): టీడీపీలో కార్యకర్తలే హైకమాండ్.. కార్యకర్తలు చెప్పింది పాటిస్తాం.. తలదించుకునే స్థితి నుంచి ఏపీతో పోటీ పడలేమనే స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన వేదికలో కాకినాడ రూరల్ నియోజకవర్గ కార్యకర్తలు,నేతలతో సమన్వయ సమావేశంలో శుక్రవారం మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కాకినాడ కాజా స్వీట్‌గా ఉంటుంది. కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాత్రం హాట్‌గా ఉంటారు. నమ్ముకున్న వాటికోసం, పార్టీ కోసం కేసులకు కూడా వెరవని గొప్ప కార్యకర్తలు కాకినాడ పార్లమెంట్‌లో ఉన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా మీరు నాకు అండగా నిలిచారు. ఈ రోజు వేదికపై మేం కూర్చొన్నామంటే దాని వెనుక మీ త్యాగం, శ్రమ ఉందన్నారు.

## కార్యకర్తలు చెప్పింది పాటిస్తాం

టీడీపీని భూస్థాపితం చేస్తామని ప్రగల్బాలుపలికిన వారు ఏమయ్యారో అందరికీ తెలుసు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. గత మహానాడులో ఆరు శాసనాల గురించి వివరించాం. అందులో ఒక శాసనం కార్యకర్తలే మా అధినేత. టీడీపీలో కార్యకర్తలే మా హైకమాండ్. మీరు చెప్పింది మేం పాటిస్తాం.మీ అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతనే ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. మనందరిది పెద్ద కుటుంబం. అందరం కలిసికట్టుగా ముందుకువెళ్లాల్సిన అవసరంఉంది. కుటుంబంలో కొన్నిసార్లు వెనక్కి తగ్గాల్సి వస్తుంది. పార్టీ అంటేనే ఒక కుటుంబం. మీకు కావాల్సిన నిర్ణయాలు తీసుకునేందుకే మేం ఇక్కడ ఉన్నాం. పసుపు జెండాచూస్తేనే ఒక ఎమోషన్. చంద్రబాబుని 53రోజులపాటు జైల్లో అక్రమంగా నిర్బంధించారు. అప్పుడు మీరంతా మాకు అండగా నిలిచారు.మీ త్యాగాల వల్లే 94శాతం సీట్లు గెలిచాం. 175స్థానాలకు గాను 164 స్థానాల్లో విజయంసాధించామని మంత్రి లోకేష్ అన్నారు.






## అది నా బాధ్యత

పుంగనూరు నియోజకవర్గంలో ఆనాటి అధికార పార్టీ అరాచకాలపై మీసాలు మెలేసి తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. పల్నాడులో రక్తం కారుతున్నా బూత్ లో చివరి ఓటు పడేవరకు వీరోచితంగా పోరాడిన మంజుల నాకు స్ఫూర్తి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య మనకు స్ఫూర్తి. అందుకే తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నేను పట్టుబట్టా. చట్టం కూడా చేశాం. అసెంబ్లీలో పాస్ అయింది. కౌన్సిల్‌కు వస్తే వైసీపీ నేతలు అడ్డుకున్నారు. ఎవరైతే టీడీపీ కార్యకర్తలను హతమారుస్తారో.. వారి కుటుంబం బలహీనపడకుండా వారిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తే మనవైపు చూసేందుకు కూడా ప్రత్యర్థులు భయపడతారు. అందుకే చట్టం తీసుకువచ్చాం. వచ్చే సెషన్‌లో పాస్ చేసి తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## తలదించుకునే స్థితి నుంచి పోటీ పడలేమనే స్థితికి..

కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా పెన్షన్లు చెల్లిస్తున్నాం. వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు చెల్లిస్తున్నాం.తల్లికి వందనం కింద ఆర్థికసాయం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాం.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అండగానిలిచాం. స్త్రీశక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. 220కి పైగా కేసులు వేసినా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేసి 16వేల మందికి టీచర్ ఉద్యోగాలు కల్పించాం. 6వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేశాం. గతంలో ఏపీ నుంచి వచ్చా మంటే తలదించుకునే పరిస్థితి. అలాంటిది ఈ రోజుకు ఎక్కడికి వెళ్లినా ఏపీతో పోటీపడలేమనే పరిస్థితి వచ్చిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత

ఇప్పటికే రూ.23లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. తద్వారా 16లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. పక్కనే ఉన్న కోరమాండల్ ఫర్టిలైజర్స్ కూడా తమ విస్తరణ ప్రణాళిక ద్వారా 8వేల మందికి అదనంగా ఉద్యోగాలు కల్పించనుంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. కార్యకర్తలను కలిసిన తర్వాతనే ఏ కార్యక్రమం అయినా చేపడుతున్నాం. ఇప్పటికే 81 ప్రజాదర్బార్‌లు నిర్వహించాం. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం. కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటున్నాం. తూర్పుగోదావరి జిల్లా అన్నా, టీడీపీ అన్నా ఆ బంధమే వేరు. గత ఎన్నికల్లో 19 స్థానాల్లో గెలిపించారు. టీం 11ను శాసనసభకు కూడా రాకుండా ఏపీ ప్రజలుచేశారు.కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు కూడా శంకుస్థాపన చేశాం. తద్వారా 8వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతఇస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## వైసీపీ డ్రామా పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రతిపక్షం దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కోడికత్తి డ్రామా, బాబాయి వివేకానంద హత్య, గులకరాయి ఘటనలు చూశాం. టీడీపీపై నెపం వేశారు. ఇప్పుడు కల్తీ నెయ్యి, కల్తీ మద్యం.. వైసీపీయే కల్తీ పార్టీ. దేవుడి ప్రసాదం గురించి మాట్లాడుతున్నారు. మనపై ఆరోపణలు చేస్తున్నారు. టీటీడీ లడ్డూ విషయంలో రాజకీయం చేయదల్చుకోలేదు. మీకు వాస్తవాలు తెలియాలి. 2019వరకు నాణ్యమైన నెయ్యి సరఫరాకు చర్యలు తీసుకున్నాం. టెస్టింగ్ చేసి పద్ధతి ప్రకారం వెళ్లాం. నాణ్యమైన నెయ్యి కోసం కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి ఎక్కువ శాతం నెయ్యి కొనుగోలు చేశాం. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టెండర్ నిబంధనలు మార్చారు. ఏకంగా చిన్న చిన్న కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చేందుకు నిబంధనలు మార్చారు. 2022లో శాంపిల్ తీసుకుని పరీక్షిస్తే.. ఫెయిల్ అయింది. ఆ రిపోర్ట్ బయటకు రాకుండా తొక్కిపట్టారు. లడ్డూ నాణ్యత తగ్గినట్లుగా ఉందని మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చర్చించాం. ఎంతోమంది సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే శాంపిల్స్ తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సంస్థ ద్వారా టెస్ట్ చేయగా.. చాలా స్పష్టంగా జంతు కొవ్వు కలిసిందని, వెజిటబుల్ ఆయిల్ ఉందని తేలింది. మొన్నటి చార్జ్‌షీట్ పేజ్ నెం.35లో చాలా స్పష్టంగా సీబీఐ చెప్పింది. వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామా మొదలు పెట్టింది. టీటీడీ లడ్డూను కూడా వాళ్లు వదిలిపెట్టడం లేదు.దేవుడి లడ్డూపై వైసీపీ డ్రామా మొదలుపెట్టింది. అప్రమత్తంగా ఉండాలి.ఇంకాచాలా డ్రామాలుచేస్తారు. జగన్ అద్భుతమైన నటుడు. వారే తప్పుచేసి నెపం మనపై వేస్తారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వాస్తవాలు వివరించాలని మంత్రి లోకేష్ సూచించారు.

## యువతకు ప్రోత్సాహం

ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు ఉండాలని పవనన్న చెబుతున్నారు. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ఇది ప్రజలకు వివరించాలి. మన మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తోంది. మనం అప్రమత్తంగా ఉండాలి. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయి. అందరూ సహకరించాలి. పార్టీలో యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొనాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేయాలి. పార్టీ నేతలు అలక వీడాలని మంత్రి లోకేష్ అన్నారు.

## అందరినీ సంప్రదించి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకత్వం

వ్యక్తులు శాశ్వతం కాదు.. పార్టీ శాశ్వతం. పార్టీ అనేక ఒక వ్యవస్థ. కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. మన నియోజకవర్గంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. నేనొక టీమ్‌ను పంపిస్తాను. టీం ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పరిశీలకుడిని పంపుతాం. గ్రామస్థాయి నుంచి కమిటీలు ఏర్పాటుచేసి మనపని మనం చేయాలి. మీ అందరితో సంప్రదింపులు చేసిన తర్వాతనే పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. సమర్థవంతమైన నాయకత్వాన్ని నియోజకవర్గానికి అందిస్తాం. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. చంద్రబాబు చుట్టూ ఈ రోజు కోటరీ లేదు. ఎవరు తప్పు చేసినా ఆయనకు వాట్సాప్ మెసేజ్ పెడతారు. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. కమిటీలు పూర్తైన తర్వాత మై టీడీపీ యాప్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలి. పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. ఎంపీలు కూడా పార్టీ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించాం. కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధం గా ఉన్నామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్, నియోజకవర్గ పరిశీలకులు కె.సత్తిబాబు, కాకినాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పిల్లి సత్యనారాయణమూర్తి, జోనల్ కోఆర్డినేటర్ సుజయ్ కృష్ణరంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జేఎన్‌టీయూలో పీజీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

కాకినాడ (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం కాకినాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో నందనం పేరుతో నూతనంగా నిర్మించిన పీజీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందుగా రాజమండ్రి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గం ద్వారా కాకినాడ జేఎన్‌టీయూకి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, జేఎన్‌టీయూ యాజమాన్యం ఘనస్వాగతం పలికారు. అనంతరం పీజీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని, సీసీ రోడ్లను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. అంతకుముందు యూనివర్సిటీ ప్రాంగణంలో జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల ఆధ్వర్యంలో "ఇన్నోవేషన్ ఫెయిర్ పేరుతో" ఏర్పాటుచేసిన 20 స్టాళ్లను మంత్రి సందర్శించారు. వివిధ కాలేజీల విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను పరిశీలించారు. ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన అరటి దవ్వ నుంచి ఆహార ఉత్పత్తుల తయారీ ఆవిష్కరణ, ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రూపొందించిన 'ద మొబైల్ బనానా ఎక్స్‌ట్రాక్టర్', రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రూపొందించిన 'ఇంటిలిజెంట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.



కాకినాడ జేఎన్ టీయూలో రూ.10 కోట్ల రూసా, యూనివర్సిటీ నిధులు వెచ్చించి 53,606 చదరపు అడుగుల వైశాల్యంలో జీ ప్లస్ 2 పీజీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని నిర్మించారు. దీంతో పాటు జేఎన్‌టీయూ క్యాంపస్‌లో రూ.21 కోట్ల యూనివర్సిటీ నిధులు వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైయిన్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జేఎన్ టీయూ-కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా.చేకూరి శివరామకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ డా.ఎన్ మోహన్ రావు, జేఎన్‌టీయూకే ఇన్నోవేషన్ హెడ్ గోపాలకృష్ణతో పాటు ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, యనమల దివ్య, వరుపుల సత్యప్రభ, ఆదిరెడ్డి వాసు, జోనల్ కోఆర్డినేటర్ సుజయ్ కృష్ణ రంగారావు, కాకినాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.































# కాకినాడలో కోరమాండల్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి లోకేష్



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ రూరల్ వలసపాకల బీచ్ రోడ్డులో కోరమాండల్ ఆసుపత్రి నూతన భవనాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం 60 పడకల ఇంటిగ్రేటెడ్ కోరమాండల్ హాస్పటల్ నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఆసుపత్రి భవనం మొత్తం కలియతిరిగి వసతులను పరిశీలించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కోరమాండల్ సంస్థ గత కొన్నేళ్లుగా అవుట్ పేషంట్ హాస్పిటల్‌ను నిర్వహిస్తోంది. కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల నుంచి ఏడాదికి 1.2 లక్షల మందికి పైగా రోగులకు సేవలందిస్తోంది. మొదటి దశలో ఆసుపత్రి అభివృద్ధికి రూ.8 కోట్లు వెచ్చించారు. రెండో దశలో ప్రస్తుతం రూ.32 కోట్లు వెచ్చించి ఇన్ పేషెంట్ సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఎమ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎం.ఏ అలగప్పన్, ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శంకరసుబ్రహ్మణ్యన్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ వి.నారాయణన్‌తో పాటు ఎంపీ సానా సతీష్, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం










## 'తూర్పు'న మంత్రి లోకేష్‌కు

# ఘనస్వాగతం

రాజమండ్రి/కాకినాడ (చైతన్యరథం): కాకినాడ పర్యటనకు విచ్చేసిన విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఘన స్వాగతం లభించింది. తొలుత రాజమండ్రి విమానాశ్రయంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంత్రి లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. బూరుగుపూడిలో రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనపర్తి నియోజకవర్గం వడిశలేరులో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. సూరంపాలెం వద్ద ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు సాదరంగా ఆహ్వానం పలికారు. పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని భారీస్థాయిలో బాణసంచా కాల్చి ఆనందం చాటుకున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొన్నారు. కాకినాడలో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగత పలికారు. ప్రతిఒక్కరికి అభివాదం చేస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు.
























# కాలుష్యాన్ని నివారించలేం... నియంత్రించవచ్చు

- పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- అధునాతన సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి
- ఉత్తరాంధ్రలో అభివృద్ధితోపాటు కాలుష్యమూ పెరిగిపోయింది
- పరిశ్రమల్లో 33 శాతం గ్రీన్ బెల్ట్ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలి
- గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- విశాఖలో పారిశ్రామికవేత్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విశాఖపట్నం (చైతన్యరథం): కాలుష్యం మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారిపోయింది.. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కొంత వరకు కాలుష్యాన్ని భరించక తప్పని పరిస్థితి.. అయితే కాలుష్యాన్ని పూర్తి స్థాయిలో నివారించలేకపోయినా నిలువరించి నియంత్రించే ప్రయత్నం అయితే జరగాలి.. ముఖ్యంగా పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిర్దేశించారు.

పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ జీవ వైవిధ్యానికి సహకరించాలని సూచించారు. నూతన సాంకేతికత సాయంతో వ్యర్థాల నిర్వహణ, గాలి నాణ్యత పెంపు తదితర చర్యలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఓ ప్రైవేటు హోటల్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం, కాలుష్య నియంత్రణ అంశంపై విశాఖ పరిసరాల్లోని పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం అయ్యారు. పోర్టు నుంచి పారిశ్రామికవాడల వరకు యాజమాన్యాలు కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తీర ప్రాంతం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో అంతే వేగంగా ఇక్కడ గాలి నాణ్యత తగ్గుతూ వచ్చిందన్నారు. గడచిన రెండేళ్ల కాలంలో పరిస్థితులు కాస్త మెరుగుపడినప్పటికీ పరవాడ పారిశ్రామికవాడ పరిధిలోని తాడి గ్రామం లాంటి చోట్ల పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం కారణంగా తాడి గ్రామంలో ఇంటికొకరు చొప్పున క్యాన్సర్ బారిన పడిన దుస్థితి. చిన్నారుల్లో చర్మ వ్యాధులు, మహిళల్లో గర్భస్రావాలు, ఊపిరితిత్తుల వ్యాధులు ఆ ప్రాంతంలో సర్వసాధారణం అయిపోయాయి. అలాగే విశాఖ పోర్టు కాలుష్యం కూడా పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై దాడి చేస్తోంది. పోర్టు పరిసరాల్లో బొగ్గు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా పోర్టు అథారిటీ పరిధిలోని గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. అక్కడ నివశించే ప్రజలు ఎన్నో సందర్భాల్లో వారి సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ఘటనలపై మానవతా దృక్పథంతో స్పందించి బాధిత ప్రజలకు అండగా నిలవాలన్నారు.



### పరిశ్రమలు నిబంధనలు పాటించవన్న భావన ఉంది

రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు రావాలి. అదే సమయంలో ఒక పరిశ్రమను స్థాపించాలి అంటే ఎన్నో సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ వ్యవహారంలో నిబంధనలు సరిగా పాటించవన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. అన్ని రకాల కాలుష్యాలకు ఉత్తరాంధ్రను డంపింగ్ ప్రాంతం చేశారని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నామన్న భావన కూడా పెరిగిపోతోంది. పరిశ్రమల యాజమాన్యాలు సాటి మనుషుల పట్ల కనీస బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికవాడల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు చేయగలిగినంత చేయాలి. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టి వారి జీవితాలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పవన్ అన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. అందులో భాగంగానే 50 శాతం గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తోంది. ప్రతి పరిశ్రమ 33 శాతం గ్రీన్ బెల్ట్ నిబంధనను పాటించాలి. మొక్కుబడిగా తూతూ మంత్రం చర్యలు కాకుండా– జీవ వైవిధ్యాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది కోస్తా జిల్లాల పరిధిలో 970 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. తీరం మొత్తం 5 కిలోమీటర్ల వెడల్పున, మూడు బఫర్ జోన్లుగా విడగొట్టి మొక్కలతో గోడ నిర్మించేందుకు గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును తీసుకువచ్చాం. ఈ బృహత్తర ప్రణాళికలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుతున్నాను. గ్రేట్ గ్రీన్ వాల్ తీర ప్రాంతానికి రక్షణ కల్పిస్తుంది. పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు కూడా ఈ మహా యజ్ఞంలో తమ వంతు ప్రాత్ర పోషించాలి. రాష్ట్ర అభివృద్ధిలో మీ మద్దతు అవసరం. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని పవన్ కోరారు. సమావేశంలో అటవీ పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య, ఏపీపీసీబీ మెంబర్ సెక్రటరీ శరవణన్, విశాఖ పోర్టు వైస్ ఛైర్మన్ రోషిణి అపరంజి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఏపీపీసీబీ సభ్యులు డా. సందీప్ పంచకర్ల, వెంకట సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ తయారీలో..

# కల్తీ నెయ్యి ముమ్మాటికీ నిజం

- సిట్ ఛార్జ్‌షీట్‌లో స్పష్టంగా తెలిపారు
- నెయ్యి టెండర్లలో నిబంధనల ఉల్లంఘనలు
- 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు
- కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలను తయారు చేసి అపచారం
- హిందూ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



తిరుపతి (చైతన్యరథం): శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ అంటూ భక్తులను మోసం చేస్తున్నారని, టిటిడి పవిత్రతను భ్రష్టు పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుపతి శ్రీపద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదని, సిట్ ఛార్జ్‌షీట్‌లోనే నెయ్యి కల్తీ జరిగినట్లు స్పష్టంగా పేర్కొన్నారన్నారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘన జరిగాయని, కొందరికి లాభం చేకూర్చే విధంగా నిబంధనలను మార్చారని తెలిపారు.

సరైన సామర్థ్యం లేని సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించారని తెలిపారు. సుమారు రూ. 250 కోట్ల రూపాయలతో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. ఈ నెయ్యిని పరీక్షించిన ఎన్‌డీబీబీ జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు.

ఒక్క ఆవు కూడా లేకుండా, చుక్క నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి తయారు చేశామని చెప్పడం అబద్ధమని, నెయ్యి తయారీలో వాడిన కొన్ని రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించారని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే కొన్ని డెయిరీలను ఎంపిక చేశారని అన్నారు. హైందవ సమాజాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో హిందూ దేవుళ్ళను, హిందూ సమాజాన్ని హేళన చేశారని, వారంతా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు.

నెయ్యిపై క్లీన్ చిట్ వచ్చిందని ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. నెయ్యి నాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డీఎన్ఏ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

కొంతమంది ఖాతాల్లోకి వెళ్లిన కోట్ల రూపాయల లావాదేవీలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని సిట్‌ను కోరారు. బ్యాంక్ ఖాతాలలో కోట్ల రూపాయలు జమ కావడం వాస్తవమా కాదా, బినామీల వెనుక అసలు పెద్దలు ఎవరో నిగ్గుతేల్చాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని, టిటిడి పవిత్రతను కాపాడేందుకు ఎలాంటి రాజీ ఉండదని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి, నరేష్‌కుమార్, డాలర్ దివాకర్ రెడ్డి, దర్శన్ పాల్గొన్నారు.

# రీ సర్వే 2.0లో తప్పులు రాకూడదు

- పకడ్బందీగా ఫిబ్రవరిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- 22 ఏ భూముల పూర్తిస్థాయి పరిష్కారానికి త్వరలో విధాన ప్రకటన
- ఉన్నతాధికారులతో సమీక్షలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రీ సర్వే సమయంలో గతంలో జరిగిన తప్పులు రీ సర్వే 2.0లో ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ జరగకూడదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. రీ సర్వే కాల పరిమితిని 140 రోజులకు పెంచుతూ కొత్త ఎస్ఓపి ని విడుదల చేశామని, దాని ప్రకారం రైతులకు పూర్తి నమ్మకం కలిగేలా రీ సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం మంగళగిరిలోని సీసీఎల్ఎ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి అనగాని సత్యప్రసాద్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రీ సర్వే జరిగే సమయంలో వివిధ దశలను ఎలా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి దశలోనూ అధికారులను ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. గతంలో మాదిరి కాకుండా రీ సర్వే చేసేందుకు తగినంత సమయం ఇస్తున్నందున రైతులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యులను చేసి సర్వే చేయాలన్నారు. సర్వే సయమంలో సంబంధిత రైతులు అందుబాటులో లేకుంటే.. సర్వేను వాయిదా వేసి వారు వచ్చిన తర్వాతే నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి నెలలో రెండు నుండి తొమ్మిదో తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గతంలో మాదిరి తప్పులు ఉండడానికి వీల్లేదన్నారు. కొత్తగా పట్టాదారు పాస్



పుస్తకాలు ఇచ్చే ముందు భూమి రికార్డుల వివరాలను రైతులకు, భూ యజమానులకు చూపించి వారి అనుమతితోనే పాస్ పుస్తకం ముద్రణకు వెళ్లాలన్నారు. ఒక్కసారి పాస్ పుస్తకం ముద్రించిన తర్వాత అందులో ఒక్క తప్పు కూడా ఉండడానికి వీల్లేదన్నారు. 22 ఏ భూముల సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం ఇచ్చేలా ఒక విధానాన్ని రూపొందించాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఇప్పటికే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో 22 ఏ భూములపై జరిగిన చర్చల సారాంశంపై కూడా చర్చించారు. అయితే ముందుగా ఉన్నతాధికారుల స్థాయిలో ఒక విధానాన్ని రూపొందిస్తే ఆ తర్వాత ప్రభుత్వ స్థాయిలో చర్చించి పూర్తి స్థాయి విధానాన్ని ప్రకటిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. జిల్లాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్‌ల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, వీటిని మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా ఏ నెలలో ఉత్పన్నమయిన రెవెన్యూ సమస్యలను ఆ నెలలోనే పరిష్కరించేలా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణ తీసుకురావాల్సిన అవసరాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తు చేశారు.

## ఏపీలో క్రీడాభివృద్ధికి సహకరించండి

- ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కు మంత్రి మండిపల్లి వినతి



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి ఖేలో ఇండియా, శాయ్ సహకరించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవను మంత్రి మండిపల్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. మహిళా క్రీడాకారుల ప్రోత్సాహం కోసం 'అస్మిత' పథకం కింద ప్రతి జిల్లాలో మహిళల అథ్లెటిక్స్ నిర్వహణ, శాయ్ (ఎస్ఏఐ) నిధులతో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలు, ప్రతి ఆదివారం 'సండే ఆన్ సైకిల్' ఫిట్‌నెస్ కార్యక్రమాలు, కోచ్‌ల సంఖ్య పెంపు, క్రీడా బడ్జెట్ పెంపు వంటి ప్రతిపాదనలను మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు మరింత ప్రత్యేక సహకారం అందించాలని మంత్రి కోరగా, ఈ ప్రతిపాదనలకు మయాంక్ శ్రీవాస్తవ్ సానుకూల స్పందించారు. రాష్ట్రం క్రీడల అభివృద్ధికి తగినంత సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.

## రాజధాని రైతుల సమస్యలు దాదాపు కొలిక్కి

- మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాజధాని రైతుల సమస్యలు దాదాపు కొలిక్కి వచ్చాయని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటైన త్రిసభ్య కమిటీ శుక్రవారం సమావేశమయింది. కమిటీ సభ్యులు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాజధానికి భూములిచ్చిన రైతులకు ప్లాట్‌ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల పనుల వేగంగా జరుగుతున్నాయన్నారు. మొత్తం 29,233మంది రైతులకు 69,421 ప్లాట్‌ల రిజిస్ట్రేషన్ పూర్తయింది. ఇంకా కేవలం 1914మంది రైతులకు 7273 ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. వివిధ కారణాలతో ప్లాట్‌ల రిజిస్ట్రేషన్‌కు కొంతమంది రైతులు ముందుకు రావడం లేదు. డ్రైన్ల నిర్మాణం పూర్తయ్యాక రైతుల ప్లాట్‌ల్లో సర్వే రాళ్ళు వేయాలని కోరారు. రాజధానిలో రైతుల ప్లాట్‌లలో నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నాం. వర్షాకాలం నాటికి రైతుల ప్లాట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన చాలా వరకూ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## విద్యార్థుల్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

- విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు (చైతన్యరథం): విద్యతోపాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీలో డీఎస్సీ ద్వారా నూతనంగా అంబేద్కర్ కురుకులాల్లో నియమితులైన టిజిటి, పిఈటీ లకు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా షార్ప్ స్వచ్ఛంద సంస్థ..విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతపై "డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా "పై అవగాహన కల్పించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా వంద శాతం ఉత్తీర్ణత కచ్చితంగా సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం 14 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు వంటవారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐఐటి, నీట్ ఎక్సెలెన్సీ సెంటర్లను 10కి పెంచామని మంత్రి తెలిపారు. 2017లో ఐఐటి, నీట్ లో శిక్షణ ఇవ్వటం ద్వారా ఎంబీబీఎస్‌లో 20 మందికి ఎన్ఐటి, ఐఐటి లలో 37 మందికి సీట్లు వచ్చాయన్నారు. వారికి ముఖ్యమంత్రి ఒక్కొకరికి లక్ష రూపాయలు నగదు బహుమతి గా అందించారని మంత్రి తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు శరీర దారుఢ్యం కొరకు క్రీడలు, సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ ఫేర్ నిర్వహించామన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారు ఉన్నత స్థాయికి చేరుకోవటానికి ఉపాధ్యాయులు వారి వంతు సహకారం అందించాలన్నారు. వారు కూడా సర్వీస్ రూల్స్ తెలుసుకోవాలన్నారు. గురుకులాల్లో వెల్త్, హెల్త్ ఆఫీసర్‌ను నియమించామని. పిల్లల ఆరోగ్యం పై పూర్తి స్థాయిలో జాగ్రత్త తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మెనూ తప్పక పాటించాలని ఆయన ఆదేశించారు. కొద్దిలో నీట్ సీట్ మిస్ అయిన 65 మంది విద్యార్థులకి విజయవాడలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సింగరాయకొండ గురుకులంలో రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఈవీ మూర్తి, గురుకుల జాయింట్ సెక్రటరీ రూపవతి, డిసిఓ జయ, నెల్లూరు డిసిఓ ప్రభావతి, సోషల్ వెల్ఫేర్ డీడీ లక్ష్మా నాయక్, డిఎంహెచ్ఓ టి.వెంకటేశ్వర్లు, తదితర, అధికారులు పాల్గొన్నారు.

## నూజివీడులో వైసీపీ సైకోల నికృష్ట చేష్టలు

- అప్పుడే కట్టిన డ్రైనేజీలు కూల్చివేత
- దళిత కాంట్రాక్టర్‌కు నష్టం జరిగేలా కుట్ర
- బాధ్యులపై కఠినచర్యలకు మంత్రి పార్థసారథి ఆదేశం



నూజివీడు (చైతన్యరథం): ఏలూరు జిల్లా నూజివీడులో వైసీపీ సైకోల నికృష్ణ చేష్టలు తార స్థాయికి చేరాయి. వైసీపీ అధినేతతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలంతా అభివృద్ధి నిరోధకులేనని స్పష్టమవుతోంది. నూజివీడులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ సైకో ముఠా అడ్డగోలుగా కూల్చేస్తోంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన పనులు మంత్రి పార్థసారథి ఒక్కొక్కటిగా పూర్తిచేస్తున్నారు. నూజివీడులో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి పెరగడంతో వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోంది. అప్పుడే కట్టిన డ్రైనేజీలను సైకో బ్యాచ్ శుక్రవారం కూల్చేసింది. నెపాన్ని కూటమి ప్రభుత్వం, మంత్రి సారథిగారిపైకి నెట్టేవిధంగా నీచ రాజకీయాలకు పాల్పడుతోంది. కాంట్రాక్టర్లకు నష్టం కలిగేలా చేసి, పనులు చేయకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తల కుట్రలు పన్నుతున్నారు. డ్రైనేజీ కూల్చివేతల వెనుక తాడేపల్లి ప్యాలెస్, పేర్ని నాని, స్థానిక వైసీపీ పెద్దల హస్తం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలే మంత్రి సారథిపై పేర్ని విషం కక్కటం..తాజాగా డ్రైనేజీ కూల్చివేతల ఘటనలు జరగటం ఆ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. నూజివీడు డ్రైనేజీ నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ ఓ సాధారణ దళితుడు. దళితుడు కాంట్రాక్టులు చేసి పెద్దవాడు కావడం ఇష్టం లేక వైసీపీ కుటిల రాజకీయాలకు పాల్పడుతోంది. దళితుడిని ఆర్థికంగా నష్టపెట్టి వైసీపీ నేతలు, కార్యకర్తలు పైశాచికానందం పొందుతున్నారు. దళిత కాంట్రాక్టర్ నూజివీడులో పని ప్రారంభించిన నాటి నుండి వైసీపీ సైకో ముఠా వెంటాడి, వేధిస్తోంది. దళిత కాంట్రాక్టరుకు నష్టం వచ్చేలా చేసి...అతను పని వదిలి పారిపోయేలా చేయాలనేది వైసీపీ ముఠా పన్నాగం. దళితుంటే జగన్‌కు, వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఎంత చిన్నచూపో నూజివీడు సంఘటనే నిలువెత్తు నిదర్శనం. దళిత కాంట్రాక్టరుకు, నూజివీడు అభివృద్ధికి అడ్డుపడిన సైకో ముఠాపై కఠిన చర్యలకు మంత్రి పార్థసారథి సిద్ధమవుతున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోసారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చేయాలని అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి పార్థసారథి అభివృద్ధి చేస్తూ మంచి పేరు సాధిస్తున్నారనే కుళ్లుతో వైసీపీ దుర్మార్గులు నీచపు పనులకు ఒడిగడుతున్నారు.

# పర్యాటక హబ్‌గా అనకాపల్లిని తీర్చిదిద్దుతాం

**- మంత్రి కందుల దుర్గేష్**

**- ముత్యాలమ్మపాలెం తీరంలో**

**అనకాపల్లి ఉత్సవ్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

అనకాపల్లి (చైతన్యరథం): విశాఖ ఉత్సవ్‌లో భాగంగా అనకాపల్లి జిల్లా ముత్యాలమ్మపాలెం తీరంలో నిర్వహిస్తున్న 'అనకాపల్లి ఉత్సవ్' నిజమైన ప్రజా ఉత్సవంగా సాగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేష్, సహచర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌తో కలిసి అనకాపల్లి ఉత్సవ్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో, సుందరమైన సముద్రతీరంలో జరుగుతున్న ఈ వేడుకలు ఉత్తరాంధ్ర ఆచారాలను, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పాటు తర్వాత జరుగుతున్న తొలి భారీ పర్యాటక ఉత్సవం కావడంతో స్థానికుల్లో, పర్యాటకుల్లో ఉత్సాహం మిన్నంటుతుందోన్నారు. జిల్లా ఏర్పాటు తర్వాత మొట్టమొదటిసారిగా ఇంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. సుందరమైన ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనకాపల్లి జిల్లా కేవలం పారిశ్రామికంగానే కాకుండా ఎంఎస్‌ఎంఈలకు, అద్భుతమైన వంటకాలకు, రుచులకు ఇలా ఎన్నో ప్రత్యేకతలకు పెట్టింది పేరు అని కొనియాడారు. విశాఖ ఉత్సవ్ లో



భాగంగా అరకు ఉత్సవ్ ను కూడా అత్యద్భుతంగా నిర్వహించామన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దూరదృష్టితో రాష్ట్రంలో పర్యాటక రంగానికి పునర్వైభవం లభిస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నామని, అనకాపల్లి జిల్లాను పర్యాటక హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. విశిష్టమైన ప్రకృతి సౌందర్యం కలిగిన ముత్యాలమ్మపాలెం, రేవు పోలవరం బీచ్‌లను త్వరలోనే అత్యాధునిక హంగులతో సుందరీకరించి, పర్యాటకులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ప్రకటించారు.

ఇంతటి భారీ వేడుకను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఇతర ఉన్నతాధికారులు, నిర్వాహక బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.


అనకాపల్లి ఉత్సవాలు కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదపడేలా రూపొందించబడ్డాయన్నారు. ఈ ఉత్సవ్ లో ఉత్తరాంధ్ర జానపద కళారూపాలకు పెద్దపీట వేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఉత్సవాల ద్వారా అనకాపల్లి జిల్లాకు పర్యాటక చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరిగిన సంతృప్తికి, ఈ ఉత్సవాలకు పోటెత్తిన జనసందోహమే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' హామీల తీరును, తద్వారా సామాన్యులకు చేకూరుతున్న లబ్ధిని ఆయన వివరించారు. ప్రజల్లో ఆనందం, సంతోషం నింపడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇప్పటికే విజయవాడ ఉత్సవ్, గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ తదితర ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆ పరంపరలోనే ప్రస్తుతం విశాఖ ఉత్సవాన్ని అందులో భాగమైన అరకు, అనకాపల్లి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర కళా వైభవాన్ని చాటిచెప్పిన స్థానిక కళాకారులను, ప్రదర్శనలు ఇచ్చిన సినీ ఆర్టిస్టులను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాన్ని దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ ఉత్సవాలను మరింత భారీ స్థాయిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

**- కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశం**





అమరావతి (చైతన్యరథం): అన్ని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, తాగునీరు, స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్లను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. అనంతపురంలో జరుగుతున్న అనంతపురంలో జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ల ప్రాంతీయ సదస్సులో శుక్రవారం మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కొత్త వెబ్‌సైట్ ను మంత్రి ఆవిష్కరించారు. 123 మున్సిపాల్టీలకు అనుసంధానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ డాష్ బోర్డుతో కొత్త వెబ్ సైట్‌ను రూపొందించారు. మున్సిపాల్టీలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు ఆన్ లైన్ పేమెంట్స్ చేసేలా వెబ్ సైట్‌ను డిజైన్ చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చినందుకు డైరెక్టర్ విద్యుల్లతను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా కమిషనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అనధికార భవనాలు, లేఅవుట్లు క్రమబద్ధీకరించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందులతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## తృప్తి క్యాంటీన్‌తో డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూత

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**

నంద్యాల (చైతన్యరథం): డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెప్మా ద్వారా తృప్తి క్యాంటీన్ ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను హైవే రోడ్డుకు సమీపంలోని అనుకూల ప్రాంతంలో ఏర్పాటు చేశామని, ఇది 24 గంటల పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో బస్సుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో క్యాంటీన్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రోజుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం వచ్చేలా రుచికరమైన టిఫిన్లు, భోజనాలను తయారు చేసి విక్రయించాలని డ్వాక్రా మహిళలకు మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత వారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే అరకు కాఫీ షాప్‌ను కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, రాబోయే రోజుల్లో తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి వారిని



లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభించామని చెప్పారు. నంద్యాల పట్టణంలోని రూరల్, అర్బన్ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు లైవ్లీహుడ్ కార్యకలాపాలను ప్రోత్సహించడంలో భాగంగా గత వారం అరకు కాఫీ షాప్‌ను ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. తృప్తి క్యాంటీన్‌ను ఎస్‌హెచ్‌జి మహిళలు సమర్థవంతంగా నిర్వహించి మంచి లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి జిల్లాలో పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నామని, ఇందులో హార్టికల్చర్ శాఖ ద్వారా 35 శాతం సబ్సిడీతో పాటు మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మిల్లెట్స్ ప్రాసెసింగ్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

## నెయ్యి కల్తీ ముమ్మాటికీ నిజం

**- సిట్ నివేదికలో స్పష్టీకరణ**

**- యాగం పేరుతో భూమన నాటకాలు**

**- శాప్ ఛైర్మన్ రవినాయుడు**

తిరుపతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి సన్నిధిలో కల్తీనెయ్యి బాగోతం వింటేనే బాధేస్తోందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. వైసీపీ హయాంలో భూమన కరుణాకర్ రెడ్డి, జగన్ రెడ్డిలు తిరుమలలో ఎన్నో విధ్వంసాలు చేశారని మండిపడ్డారు. తిరుపతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాసులకు కక్కుర్తి పడి శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి కేసులో వైసిపి నేతలకు సిట్ క్లీన్ చిట్ ఇవ్వలేదు. వైసిపి నేతలకు సవాల్ చేస్తున్నాను..నెయ్యి కల్తీ జరిగిందని స్పష్టంగా సిట్ నివేదిక ఇచ్చింది. సిట్ 219పేజీల ఛార్జ్ షీట్‌ను వైసిపి నేతలకు పంపిస్తాను..ముందు ఛార్జ్ షీట్ చదవండి. ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యిని తయారు చేశారు. ఎస్ వాల్యు ప్రకారం 10శాతం కన్నా తక్కువ జంతువుల కొవ్వుతో కల్తీనెయ్యిని తయారు చేశారు. ఎసిటిక్, లాక్టిక్ యాసిడ్ లను కల్తీనెయ్యి తయారీకి ఉపయోగించారు. యాగం పేరుతో భూమన నాటకాలాడుతున్నాడు. కల్తీ నెయ్యిలో రూ. 247కోట్లు దోచేశారు. వైసిపి హయాంలో అన్నప్రసాద కేంద్రంలో ప్లాస్టిక్ బియ్యాన్ని సరఫరా చేశారు. ప్లాస్టిక్



బియ్యం సరఫరాపై టిటిడి ఛైర్మన్ వెంటనే స్పందించాలి. అన్నదానానికి సరఫరా చేసిన ప్లాస్టిక్ బియ్యం వ్యవహారంపై వెంటనే విచారణ జరిపించాలి. శ్రీవారితో పెట్టుకుంటే పుట్టగతులుండవు. వైసిపి నేతలు శ్రీనివాసుడి కాళ్ళ మీద పడి పాప ప్రాయశ్చితం చేసుకోవాలి. వైసిపి నేతలు తప్పులు చేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలనడం విడ్డూరం. దేవుడు అవకాశమిస్తే వైసిపి నేతలు అడ్డంగా దోచేశారు. శ్రీవారిని రాజకీయాలకు వాడుకోవడం బాధాకరం. గతంలో శ్రీవారి టిక్కెట్లు అమ్ముకున్న వైసీపీ నాయకురాలు రోజా కూడా టిటిడి పాలకమండలిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని రవినాయుడు తిప్పికొట్టారు.

# హార్టికల్చర్, కోకో హబ్‌గా రాష్ట్రం

- ఆయిల్‌పామ్ రీతిలో కోకోకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొత్త చట్టం
- నాణ్యమైన కోకో ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగిస్తున్నాం
- త్వరలో విజయవాడలో అంతర్జాతీయ హార్టికల్చర్ సదస్సు నిర్వహిస్తాం
- ఏలూరులో రాష్ట్ర స్థాయి కోకో సదస్సును ప్రారంభించిన వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఏలూరులో చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సును మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కోకో పంటను మరింత విస్తీర్ణంలో పెంచేలా రైతులను ప్రోత్సహించేందుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తి, సాగులో తీసుకోవలసిన మెళకువలు, మార్కెటింగ్ సౌకర్యాలు, తదితర అంశాలపై అధికారులు, ఉద్యానవన శాస్త్రవేత్తలతో కోకో అభ్యుదయ రైతులకు అవగాహన కలిగించడమే రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రైతుల ప్రతీ సమస్యను ముందుగానే తెలుసుకుని వాటి పరిష్కార దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర జీఎస్డిపిలో వ్యవసాయ రంగం వాటా 50 వేల కోట్ల రూపాయలు ఉంటే, ఉద్యానవన శాఖ వాటా రూ. 1. 68 లక్షల కోట్లు ఉందన్నారు. రాష్ట్రంలో రైతులకు మంచి ఆదాయం అందించేలా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ఉద్యానవన రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు, ఆటోమేషన్ పరికరాలు అందిస్తున్నామన్నారు. విజయవాడలో అంతర్జాతీయ స్థాయిలో హార్టికల్చర్ కాంక్లేవ్ సదస్సును త్వరలో పెద్దఎత్తున నిర్వహించి ఉద్యానవన పంటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీని ఏర్పాటు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి గత ప్రభుత్వం రూ.7500 కోట్లు కేటాయించినప్పటికీ, 5 సంవత్సరాలలో కేవలం 1300 కోట్ల రూపాయలు మాత్రమే రైతులకు అందించిందన్నారు. తమ ప్రభుత్వం గత బడ్జెట్లో రూ. 300 కోట్లు కేటాయించి సంవత్సరకాలంలో 1200 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద రైతులకు అందించిందన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన కోకో ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు తెలియజేస్తున్నామన్నారు. దీని కారణంగా కోకో పంటకు మంచి ధర లభిస్తుందన్నారు. కోకో పంట సాగులో తక్కువ ఖర్చుతో, నాణ్యమైన పంట అధిక దిగుబడితో రైతుకు లాభసాటిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కోకో కాంక్లేవ్ సదస్సులో రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కలిగిస్తారని, నాణ్యమైన కోకో ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రభుత్వ, బ్యాంకర్ల సహకారం, తదితర అంశాలు కాంక్లేవ్‌లో తెలియజేస్తారన్నారు.

ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 44 వేల 984 ఎకరాలలో కోకో సాగవుతూ, 10 వేల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తితో దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లా జిడిపి వృద్ధిలో ఉద్యానవన పంటల పాత్ర ప్రధానమైనదన్నారు. పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కలిపిస్తున్నామన్నారు. జిల్లాలో అదనంగా 1200 హెక్టార్లలో కోకో పంట వేసేలా 15 వేల మంది రైతులకు శిక్షణ అందించామన్నారు. నాణ్యమైన కోకో గింజల సాగుపై అధ్యాయానికి జిల్లాలోని కోకో అభ్యుదయ రైతులను కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు పంపించామన్నారు. జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా 7 చాకొలేట్ పరిశ్రమలు డ్వాక్రా సంఘాలచే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. .

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తికి రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సులో శాస్త్రవేత్తల సూచనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం కోకో పంటకు ధర లేనప్పుడు రాష్ట్రప్రభుత్వం కిలోకి 50 రూపాయలు అందించిందన్నారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు శాస్త్రవేత్తలు అందించే సూచనలతో కోకో రైతులు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన కోకో అధిక దిగుబడి సాధించాలన్నారు.

చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో దేశంలో చింతలపూడి నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. విదేశాల నుండి కోకో మొక్కలు దిగుమతి చేసుకుని వినియోగిస్తే నాణ్యమైన కోకో ఉత్పత్తి సాధించి, ధరలో విదేశాలతో పోటీపడవచ్చన్నారు. చాకొలేట్ ఆరోగ్యానికి మంచిదని, యూరప్ దేశాలలో సంవత్సరానికి 9 కేజీలకు పైగా చాకొలేట్ వినియోగం ఉంటే, మన దేశంలో కేవలం కేజీ మాత్రమే వినియోగిస్తున్నారన్నారు.

ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలోనే అధిక కోకో ఉత్పత్తి చేస్తున్న ఏలూరు జిల్లాలో కోకో ప్రాసెసింగ్ యూనిట్లు, చాకొలేట్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మన దేశంలో కోకో మొక్క 3 నుండి 4 కేజీలు కోకో గింజలు ఉత్పత్తి చేస్తుంటే, విదేశాలలో 8 కేజీల వరకు దిగుబడి వస్తుందన్నారు. నాణ్యమైన కోకో ఉత్పత్తి చేస్తే కేజీకి 150 రూపాయలకు పైగా అదనంగా ఆదాయం లభిస్తుందని, ఈ దిశగా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ కమిషనర్ కె. శ్రీనివాసులు, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యానవన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు / అధిపతులు, పరిశోధనా సంస్థల, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ పతినిధులు, జాతీయ బ్యాంకు ప్రతినిధులు, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు, కోకో అభ్యుదయ రైతులు, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం కోకో పంటలో అధిక దిగుబడి, తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడుని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, హార్టికల్చర్ ఉన్నతాధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు, బ్యాంకర్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

# జెన్కోలో 27 మందికి కారుణ్య నియామక పత్రాలు



- బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోంది
- గత ప్రభుత్వం అర్హులకు కూడా సరైన ఉద్యోగాలు ఇవ్వలేదు
- కూటమి వచ్చాక విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): కారుణ్య నియామకాలతో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి జరిగిన వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సచివాలయంలోని మంత్రి గొట్టిపాటి రవి కార్యాలయంలో శుక్రవారం కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. మొత్తం 27 మంది లబ్ధిదారులు మంత్రి గొట్టిపాటి, సీఎస్ విజయానంద్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలను అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు విద్యుత్ శాఖలో సుమారు 500 మందికి పైగా అర్హులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యతో పాటు అన్ని అర్హతలున్న వారికి కూడా జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. కూటమి ఏర్పడిన తరువాత చేపట్టిన కారుణ్య నియామకాల్లో విద్యార్హతలను బట్టి జూనియర్ ఇంజనీర్ పోస్టులను కూడా భర్తీ చేసి వారి సేవలను వినియోగించుకుంటున్నామన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థుల వయసు సడలింపు విషయంలోనూ సానుకూలంగా స్పందించి కారుణ్య నియామకాలకు పచ్చజెండా ఊపారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. తద్వారా బాధిత కుటుంబాలకు చెందిన ఓవర్ ఏజ్, అండర్ ఏజ్ వారికి ప్రత్యేక అనుమతులతో ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ప్రతి మూడు నెలలకు ఒకసారి కారుణ్య నియామకాలు చేపడుతుందని చెప్పారు.

దీనితో బాధితుల కుటుంబాలకు త్వరితగతిన ఊరట లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత విద్యుత్‌శాఖ ఇన్ సర్వీస్ ఉద్యోగులతో పాటు, కొత్తగా విధుల్లో చేరిన వారికి అవసరమైన శిక్షణను విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ విధుల్లో రెట్టింపు ఉత్సాహంగా పని చేసి విద్యుత్ సంస్థలకు మంచి పేరు తీసుకు రావాలని మంత్రి సూచించారు.

విద్యుత్ ఉద్యోగుల భద్రత, యోగక్షేమాలను ప్రభుత్వం చూసుకుంటుందని సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. విధి నిర్వహణ సమయంలో ఉద్యోగులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు సాంకేతికతకు అనుగుణంగా స్కిల్స్‌ను పెంచుకుంటూ ఉంటే పదోన్నతులు త్వరగా వస్తాయని సీఎస్ స్పష్టం చేశారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఉద్యోగుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డితో పాటు జెన్కో డైరెక్టర్లు, విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాలుగు వరుసలుగా కడప-రాయచోటి రహదారి

- కేంద్రానికి మంత్రి మండిపల్లి వినతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీలోని కడప-రాయచోటి ఎన్‌హెచ్-40ని నాలుగు వరసల రహదారిని అభివృద్ధి చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. దేశ రాజధానిలోని ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం సమావేశమయ్యారు. కడప-రాయచోటి రహదారి పనులకు 2026--27 వార్షిక ప్రణాళిక కింద అనుమతి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని కీలక రహదారి అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా త్వరితగతిన గువ్వల చెరువు 950 మీటర్ల టన్నెల్ ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని కోరారు. ప్రజల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు కోరినట్లు మంత్రి తెలిపారు. రూ.500 కోట్లు అంచనా వ్యయంతో తిరుపతిలో అభివృద్ధి చేయనున్న ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ ప్రాజెక్టు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే పాక్షికంగా అనుమతి మంజూరైన విషయం, డీపీఆర్ తయారీ కోసం పోటీలో 26 సంస్థలు పాల్గొన్న విషయం, ప్రస్తుతం ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసి తిరుపతి నగరానికి ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి తేవాలని కేంద్ర అధికారులను మంత్రి మండిపల్లి కోరారు.

# ఏపీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



**- తద్వారా రాష్ట్రానికి ఆదాయం.. యువతకు ఉపాధి**

**- రాష్ట్ర సంస్కృతి ప్రపంచానికి చాటేలా విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలు**

**- కొండకర్ల ఆవలో అనకాపల్లి ఉత్సవ్ ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర**

అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా ప్రభుత్వానికి ఆదాయం కల్పించేలా అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి జిల్లా కొండకర్ల ఆవలో అనకాపల్లి ఉత్సవ్‌ను స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుతో కలిసి శుక్రవారం మంత్రి కొల్లు ప్రారంభించారు. అనంతరం కొండకర్ల ఆవలో పర్యాటక ప్రాంతాలను పరిశీలించారు. బోటు షికారు వెళ్లారు. సెల్ఫీ పాయింట్‌లో సరదాగా సెల్ఫీలు దిగారు. ఏటికొప్పాక బొమ్మల తయారీ, పెయింటింగ్‌పై చిన్నారులకు అవగాహన కోసం ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన టూరిజం కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలతో ఏపీలో పర్యాటక అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్తామన్నారు. మన రాష్ట్రానికి సుమారు 1000 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. సుందరమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వేల సంవత్సరాల చారిత్రక చిహ్నాలున్నాయి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. గతంలో మచిలీపట్నంలో బీచ్ ఫెస్ట్ నిర్వహించాం. విజయవాడలో ఆవకాయ్ ఉత్సవ్ నిర్వహించాం. ఇప్పుడు ఉత్తరాంధ్రలో పర్యాటక ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశారు. ప్రతిష్ఠను మసకబారేలా చేశారు. నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటుగా ప్రజల సంతోషానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలపై కక్షగట్టిన జగన్ బ్యాచ్

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**



అమరావతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను సిట్ ఇచ్చిన క్లీన్ చిట్‌గా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. తిరుమల శ్రీవారిపై జగన్, అతని బ్యాచ్ ఎందుకంత కక్ష కట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే, చేసిన వెధవ పనులకు వైసీపీ నేతలకు గుండెపోట్లు వస్తాయన్నారు. చేసిన మహాపాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టార్గెట్ చేయటానికి కారణాలేమిటని నిలదీశారు. గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా 7 కొండల్ని 5 కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటం, గుడికి వెళ్లకుండా సెట్టింగ్‌లు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి మనుషులు తిరుమల కొండపై ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా? తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో సమాధానం చెప్పాలి. తిరుమల స్వామి వారితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ కూడా ఇందుకు నిదర్శనం. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదని మంత్రి సుభాష్ హితవు పలికారు.



# సమర్థులకు సమున్నత గౌరవం

**- మంత్రి నిమ్మల రామానాయుడు**

విజయవాడ (చైతన్యరథం): సమర్థులైన ఉద్యోగులకు ఎప్పుడూ సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఉంటాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. విజయవాడ జలసౌధలో శుక్రవారం ఈఎన్‌సి అడ్మిన్ శ్యాం ప్రసాద్, డిప్యూటీ ఈఎన్సీ వీర ప్రతాప్‌ల రిటైర్మెంట్ కార్యక్రమానికి హాజరైన మంత్రి నిమ్మల వారిద్దరికీ అభినందనలు తెలియజేశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ కుడి కాలువ వాటర్ మేనేజ్మెంట్, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిలో చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ సేవలు మరువలేనివన్నారు. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్స్ బెంచింగ్, లైనింగ్, ఫీడర్ కెనాల్ జూన్ నాటికి పూర్తి చేసేలా శ్యాం ప్రసాద్ ప్రణాళికలు రూపొందించారని కొనియాడారు. నాగార్జునసాగర్ కుడి కాలువ, ప్రకాశం జిల్లా రైతులకు చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ సేవలు గుర్తుండిపోతాయని కితాబిచ్చారు. అలాగే డిప్యూటీ ఈఎన్ సి వీర ప్రతాప్ సేవలను కూడా కొనియాడారు. ఒకే రోజు ఇద్దరు ఇంజనీర్లు రిటైర్ అవ్వడం ఇరిగేషన్ శాఖకు లోటే అయినా.. వారి విశ్రాంత జీవనం హాయిగా ఆనందంగా గడవాలన్నారు.

# సురక్షిత ప్రయాణమే శ్రీరామ రక్ష

**- అతివేగం ప్రాణాంతకం**

**- హెల్మెట్ ధారణతో ప్రాణానికి, కుటుంబానికి రక్షణ**

**- రోడ్డు ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- పెనుకొండలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి**



పెనుకొండ (చైతన్యరథం):సురక్షిత ప్రయాణమే కుటుంబానికి శ్రీరామ రక్ష అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నిర్లక్ష్యం కుటుంబాలకు శాపం కాకుడదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి సవిత శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో వై జంక్షన్ నుంచి ఆర్డీవో కార్యాలయం ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, పట్టణ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ మనిషి జీవితం ఆయా కుటుంబాలకు ఎంతో ముఖ్యమన్నారు. ప్రయాణ సమయాల్లో భద్రత చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణానికి రక్షణ లభించి, వాహనదారుల కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మద్యం సేవించి డ్రైవ్ చేయడం, హెల్మెట్ లేకుండా ద్వి చక్రవాహనం నడపడం, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా కారు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రాణం పోయినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా బాధిత కుటుంబాలకు తీరని నష్టం మిగులుతుందన్నారు. అతివేగం ప్రాణాంతకమన్నారు. వాహనాలు నడిపే సమయంలో చిన్నపాటి నిరక్ష్యం.. నిండు జీవితాన్ని బలి తీసుకోవడమే కాకుండా బాధిత కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందన్నారు. సురక్షిత ప్రయాణమే కుటుంబానికి శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాని సూచించారు. కూటమి ప్రభుత్వం రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని అమలుచేస్తూనే, ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కలిగి స్తోందని మంత్రి సవిత స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, వేగవంతమైన ప్రయాణాలతో జరగరాని సంఘటనలు చోటుచేసుకుంటే బాధిత కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మనిషి ప్రాణం ఎంతో విలువైనదని, తిరిగి రానిదని అన్నారు.

**హెల్మెట్ ప్రాణానికి, కుటుంబానికి రక్షణ**

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డీవో ఆనందరావుతో కలిసి మంత్రి సవితి వాహనదారులకు ప్రమాదాలు, రోడ్డు భద్రతపై అవగాహన కలిగించారు. వై జంక్షన్ లో హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనం నడిపే వారిని గుర్తించి, హెల్మెట్లు అందజేస్తూ వారిని శాలువాలతో సత్కరించారు. హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణకు, కుటుంబానికి ఎంతో అవసరమో వివరించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనంపై వస్తున్న ముస్లిం దంపతులను ఆపి, కుటుంబ యజమాని ప్రాణం విలువ గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు రాగానే హెల్మెట్ ధరించేలా భర్తను ఒప్పించాలని ముస్లిం మహిళకు సూచించారు. రూ.రెండు లక్షల విలువైన ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడిని ఆపి హెల్మెట్ అందజేశారు. యువకుడి కుటుంబ సభ్యులకు మంత్రి సవిత స్వయంగా ఫోన్ చేసి, హెల్మెట్ ధరించేలా చూడాలని సూచించారు.

**బుల్లెట్ బండి మీద..**

అంతకుముందు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ఉద్దేశాన్ని వివరిస్తూ చేపట్టిన బైక్ ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. వై జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో హెల్మెట్ ధరించి, ముందు వరుసలో బుల్లెట్ వాహనాన్ని నడుపుతూ పట్టణ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, పట్టణ ప్రజలు, అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, పార్టీ నేతలు మద్దిపట్ల సూర్యప్రకాశ్, వల్లూరి కిరణ్, తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు ఎప్పటికీ ఆచరణీయమని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్ర అద్వితీయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త నడుచుకోవాలని పిలుపునిచ్చారు. పేదరికం లేని, వివక్ష లేని సమాజ స్థాపన కోసం గాంధీజీ కృషిని నేతలు గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ గాంధీజీ కలలుగన్న ప్రజాస్వామ్య విలువలకే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.



## సమస్యలు పరిష్కరించడానికి ప్రజాదర్బార్

**● పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రజాదర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌కు పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో అందించారు. పెన్షన్లు, రోడ్లు, కాలువలు, గృహాలు, ఉద్యోగాలు, రుణాలు, వీధిలైట్లు, పైపు లైన్లు తదితర సమస్యలపై వినతులు అందించారు. కొన్ని వినతులు పరిశీలించి తక్షణమే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ తోయక జగదీశ్వరీ



పార్వతీపురం (చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ తోయక జగదీశ్వరీ శుక్రవారం పరామర్శించారు. నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం చింతలబెలగాం గ్రామానికి చెందిన వట్టిగెడ్డ జలాశయం చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు, భార్య మూడడ్ల యశోదమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ తోయక జగదీశ్వరి మృతురాలి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యశోదమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కఠిన సమయంలో మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ధైర్యం కోల్పోకుండా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులర్పించిన పడలా భూదేవి



పాలకొండ (చైతన్యరథం): భారత స్వాతంత్ర్య సంగ్రామ ధ్రువతార, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 30న భారత్ 'అమరవీరుల దినోత్సవం' నిర్వహిస్తుంది. శుక్రవారం సీతంపేట మండలం టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో మహాత్ముని వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నివాళు లర్పించారు. అనంతరం ఇన్‌ఛార్జ్ భూదేవి మాట్లాడుతూ... జీ అహింసా మార్గంలో, సత్యం, శాంతి ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు, గాంధీజీ నడిచిన బాటలో సత్యం, అహింసా, శాంతి మార్గంలో నడవాలని కోరారు.

## తిరుమల లడ్డూ కల్తీపై ఎమ్మెల్యే కూన నిరసన

ఆమదాలవలస (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్రంగా స్పందించారు. పవిత్రమైన ప్రసాదాన్ని కల్తీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసాదం కల్తీతో ప్రజలు, భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని అన్నారు. దీనికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమదాలవలస గాంధీ విగ్రహం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరకు చలి ఉత్సవంలో హెలికాప్టర్ రైడ్



అరకు (చైతన్యరథం): అరకు చలి ఉత్సవాలు గిరిజన సంస్కృతిని ప్రపంచానికి చాటే అద్భుత వేదిక అని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కొత్తవలస సమీపంలో హెలికాప్టర్ రైడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అరకులోని పైనరీ ప్రాంతాలు పర్యాటకులకు ఒక నూతన అనుభూతిని అందిస్తాయన్నారు. ఈ ప్రాంతంలోని పైనరీ చెట్లు 40 నుంచి 50 ఏళ్ల నాటివని, ఇటువంటి సహజ సిద్ధమైన అడవిని సృష్టించడం సామాన్యం కాదని వారు పేర్కొన్నారు. మన గిరిజన సంప్రదాయాలను, ఇక్కడి జీవనశైలిని పర్యాటకులకు పరిచయం చేయడానికి ఈ 'చలి ఫెస్ట్' ఒక గొప్ప అవకాశమని కలెక్టర్ అభివర్ణించారు. ఇలాంటి ఉత్సవాల ద్వారా స్థానిక సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతుందన్నారు. ఇకపై అరకు సందర్శన కేవలం ఫొటోలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, ఒక మధురమైన అనుభూతిని అందించే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం అరకు ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా లోతేరు జంక్షన్ నుంచి అరకు పైనరీ వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విశాఖకు చెందిన కె. వంశీ కిరణ్ మొదటి స్థానం కైవసం చేసుకొని రూ.25,000, ఎన్ అఖిలేష్ ద్వితీయ స్థానంలో నిలిచి రూ.15,000, జి.శ్యాం మనోహర్ తృతీయ స్థానంలో నిలిచి రూ.10వేలు.. జిల్లా కలెక్టర్, అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. అతిథులు గిరిజన నృత్యం చేశారు.

# టీడీపీ బలోపేతానికి సమన్వయంతో ముందుకెళ్దాం

**● కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): టీడీపీ పార్టీలో అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలే ప్రధాన అజెండగా ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సుభాష్ శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... ప్రజల విశ్వాసమే పార్టీకి అసలైన బలం అని పేర్కొంటూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా నాయకులు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ శక్తిని బలోపేతం చేయాలని, కార్యకర్తలే పార్టీకి పునాది అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ.. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం (చైతన్యరథం): జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోను, కోర్టు కూడలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ... అహింస, సత్యం, త్యాగం వంటి గాంధీజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, యువత గాంధీజీ ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎన్‌ఏడీ ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా VMRDA విశాఖ నగర నడిబొడ్డున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న NAD ఫ్లైఓవర్ ప్రాజెక్టు నిర్మాణములో భాగమైన ROB పనులను మరియు కాకాని నగర్ అండర్ పాస్ పనులను VMRDA చైర్మన్ ఎం.వీ ప్రణవ్ గోపాల్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బత్రబాగ్చీ, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌లు అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... NAD ఫ్లైఓవర్‌కు సంబంధించి మిగిలిన అన్ని పనులను ఫిబ్రవరి 10వ తేదీ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ... అండర్‌పాస్ పనుల నిమిత్తం రహదారి అలైన్‌మెంట్ మార్కింగ్ చేయాలని, అలాగే అక్కడ ఉన్న అన్ని ఆక్రమణల వివరాలు సిద్ధం చేయాలని సూచించారు. రహదారి నిర్మాణంలో ప్రభావితమయ్యే ప్రైవేట్ భూములకు మరియు కట్టడాలకు సంబంధించిన అన్ని వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ శంఖ బత్ర బాగ్చీ మాట్లాడుతూ... ROB అప్రోచ్ రోడ్ నిర్మాణ పనుల నిమిత్తం లోయర్ రోటరీ రోడ్డును ఎయిర్‌పోర్ట్ వైపు వెళ్లే దిశలో ఫిబ్రవరి 10వ తేదీ వరకు (సుమారు 10 రోజుల పాటు) తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందని కావున, ప్రజలు అప్పర్ రోటరీ రోడ్డును వినియోగించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనదని తెలియజేశారు. ROB నిర్మాణ పనులు చేపట్టే సమయంలో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, గుత్తేదారు సంస్థ ప్రతినిధి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# కల్తీ నెయ్యి పేరుతో రూ.250 కోట్లు దోపిడీ

- ●వైసీపీ నాయకుల ముఠా గుట్టు రట్టు చేసిన సిట్
- ●'సిట్' రిపోర్టులో క్లీన్‌చిట్ ఇచ్చినట్లు వైసీపీ హడావుడి
- ●కారుమూరికి వెంకన్న గుడి మెట్లు ఎక్కే అర్హత లేదు
- ●తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజం



తణుకు (చైతన్యరథం): తిరుమల వెంకన్న లడ్డూను అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యి తయారు చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు రూ. 250 కోట్లు దోపిడీ చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ దర్యాప్తు, చార్జిషీట్ ద్వారా బట్టబయలైందని ఇప్పుడు వైసీపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. శుక్రవారం తణుకు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ కూటమి నాయకులతో కలిసి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లడ్డూ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకు ముందుకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావుకు గుడి మెట్లు ఎక్కే అర్హత లేదంటూ పసుపు నీళ్లతో మెట్లు శుద్ధి చేశారు. అనంతరం నరేంద్ర సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మీడియాతో మాట్లాడారు. తిరుపతి వెంకన్న ప్రసాదం విషయంలో జరిగిన మహా కల్తీ సిట్ రిపోర్టు ద్వారా గుట్టు రట్టయ్యిందన్నారు. తాము ఏం తప్పు చేయలేదని చెబుతున్న వైసీపీ నాయకుల ముఠా ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే లడ్డూ వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని తాజాగా సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందన్నారు. కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లు లడ్డూలు సరఫరా చేశారని గుర్తు చేశారు. తప్పు చేయలేదని చెప్పిన వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు కోర్టుకు వెళ్లారో చెప్పాలన్నారు. నెయ్యి కల్తీ చేయలేదు... స్వామి వారికి ద్రోహం చేయలేదని వైసీపీ నేతలు ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. వైసీపీ గత అయిదేళ్లలో మొత్తం 1.61 కోట్లు కిలోల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్లు మేర శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేసి మహాపాపం మూట కట్టుకున్నారని విమర్శించారు. అయిదేళ్లపాటు హిందూ మతం, హిందూ దేవుళ్లు, పూజారులపైనా దాడులు చేశారని ఆరోపించారు. చిన్న కేసు కదా అని పరకామణిలో దొంగతనం చేసిన వాళ్లను జగన్‌మోహన్‌రెడ్డి వెనుకేసుకుని రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తణుకు నియోజకవర్గంలో సైతం గుడులను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దువ్వ దానేశ్వరి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణానికి రూ. కోటి నిధులు తీసుకువస్తానని, రూ. 25 లక్షలు విరాళం ఇస్తానని ప్రకటించిన మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు కనీసం రూపాయి కూడా నిధులు తీసుకురాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తణుకు నియోజకవర్గంలోని మూడు దేవాలయాల అభివృద్ధికి రూ.7 కోట్లు నిధులు తీసుకువచ్చామన్నారు. గత అయిదేళ్లలో వైసీపీ నేతలు చేసిన పాపాలు వారి మెడకు చుట్టుకుంటాయని ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# కోకో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- ●ఏలూరులో కోకో కాంక్లవ్ ఎగ్జిభిషన్ ప్రారంభించిన వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే చింతమనేని




ఏలూరు (చైతన్యరథం): కోకో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలవడమే కాకుండా వారికి సాగులో పలు సూచనలు ఇస్తూ లాభాలు తగ్గేలా చర్యలు తీసుకుంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఏలూరులో ఏర్పాటు చేసిన కోకో కాంక్లవ్ ఎగ్జిభిషన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు కోకో కాంక్లవ్ ఎగ్జిభిషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, జిల్లాలో కోకో పంట గురించి రైతులకు అవగాహన లేకపోవడంతో కొన్ని కంపెనీల ఆధిపత్యంలో పెట్టుకొని నిర్వహించారని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి అందరికీ పూర్తి అవగాహన వచ్చే విధంగా ప్రభుత్వమే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ తరగతులకు రైతులందరూ హాజరై సాగుకు అవసరమైన మేలకవులు నేర్చుకోవాలన్నారు. కోకో రైతులకు ఇబ్బంది కలిగినప్పుడు, కోకో గింజలను కంపెనీలు తీసుకోనప్పుడు రైతుల నుంచి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ చేపట్టిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం" సమావేశ కార్యక్రమంలో భాగంగా, మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. భూ సమస్యలు, ఆదాయ సంబంధిత అంశాలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, గృహ నిర్మాణం, మౌలిక వసతులు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి, ఆలస్యం లేకుండా పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా, చుండూరు మండలం చుండూరు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే ఆయుష్ హాస్పిటల్‌కు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శంకుస్థాపన చేశారు. ఈ ఆయుష్ హాస్పిటల్ ద్వారా స్థానిక ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయం



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పీ 4 పథకంలో భాగంగా హెచ్‌సీఎల్ ఫౌండేషన్ మరియు వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కుట్టు మిషన్లు మరియు స్కిల్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ శిక్షణ మరియు కుట్టు మిషన్ల పంపిణీ ఎంతో దోహదపడుతుందన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన HCL ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి సంస్థలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో HCL CSR నిధులను గన్నవరానికి కాకుండా ఇతర నియోజకవర్గాలకు మళ్లించారని ఆరోపించారు. స్థానిక నిధులను ఇక్కడి అభివృద్ధికి వాడుకోవడంలో అప్పటి ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని మండిపడ్డారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ అనంతరం అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే పర్యటనల్లో సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేదలకు ఇళ్ల పట్టాల విషయంలో ఉన్న సాంకేతిక మరియు ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయం వరకే పరిమితం కావాలని ఆ తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

# ప్రజల వద్దకే పాలన... సమస్య మీది - పరిష్కారం మాది

- ●గని ఆత్కూరు ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



కంచికచర్ల (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను విని వారి వినతి పత్రాలను నేరుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... "ప్రజల వద్దకే పాలన అనే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. సమస్య ప్రజలదైతే, పరిష్కారం ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు. గ్రామంలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలో నెలకొన్న ఇళ్ల స్థలాల సమస్య తన దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో సమస్య ఉన్న చోటకే ప్రజా ప్రతినిధులు, అధికారులు చేరుకుని నేరుగా పాలన అందిస్తారు అని ఆమె స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు పాలన మరింత దగ్గరైందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాదర్బార్‌తో ప్రజలకు చేరువగా ప్రభుత్వం : కొత్తపేట ఎమ్మెల్యే బండారు




కొత్తపేట (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే కార్యక్రమమే ప్రజాదర్బార్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. ప్రజలు నేరుగా తనను కలుసుకుని తమ సమస్యలను తెలియజేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 45 వినతులు అందాయి. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన అర్జీలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

తెలుగుదేశం పార్టీ - ప్రజల కోసం ప్రగతి కోసం

## పెన్షన్ దారులకు ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ

◆బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక రోజు ముందుగానే ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారని, ఫిబ్రవరి 1వ తేది ఆదివారం కావటంతో, జనవరి 31వ తేదీనే ఫిబ్రవరి నెల పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని వేగేశన నరేంద్రవర్మ రాజు వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలి. బాపట్ల నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 7 గంటల నుండే పెన్షన్లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయాలకు, సోషల్ మీడియాలో పోస్టు చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మహాత్మాగాంధీ వర్థంతి

◆మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మహాత్మాగాంధీ వర్థంతి కార్యక్రమమును టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. టీడీపీ నాయకులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పీపీఎస్ అధ్యక్షులు గాదె పిచ్చిరెడ్డి, వాకా మాధవరావు, జొన్నాదుల బాలకృష్ణ, గోసాల రాఘవ, నక్కా రాజశేఖర్, మన్యం రమేష్, వంగర హనుమాన్, చెల్లూరి సత్యనారాయణ, చావలి ఉల్లయ్య,మహమ్మద్ ఆరిఫ్,ఖైరబోయిన శ్రీనివాసరావు, సందు సురేష్, రాయపూడి కిరణ్ కాటోతు శ్రీనివాస్, రవి యాదవ్, నల్లగొండ పరమేశ్వరరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, గేరా జనార్దన్, సైనాధం శ్రీనివాసరావు, కట్టెపోగు ఉదయభాస్కర్, తోట కరుణ కుమార్, కౌతరపు శ్రీనివాసరావు, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెడన అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా

◆ నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వెల్లడి



పెడన (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, గ్రామాల అభ్యున్నతి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం రూ. 4.20లక్షల నిధులతో పోడు నుండి చిన్నగొల్లపాలెం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉంది. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం జరిగింది. విద్యాభివృద్దే సమాజ, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల అభివృద్ధి, కేజీబీవీల్లో నాణ్యమైన వసతి–ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## టెన్త్ లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

◆క్రీడలకు ప్రాధాన్యత కల్పించండి... ఉత్తమ విద్యార్థులకు శివశక్తి అవార్డులు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): పదో తరగతి (టెన్త్) పరీక్షల్లో వినుకొండ నియోజకవర్గం నుండి 2 వేల మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికాబద్ధమైన అధ్యయనం చేయాలన్నారు. బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై దృష్టి సారించి విద్యార్థులకు మంచి బోధనను అందించాలని సూచించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే పాటిస్తూ విద్యార్థులకు క్రీడల్ని ప్రోత్సహించి, నైతిక విలువలు, మానవతా విలువలు బోధించాలని తెలిపారు. పదో తరగతిలో వినుకొండ నియోజకవర్గం లో స్టేట్ ఫస్ట్, జిల్లా ఫస్ట్ మార్కులు వచ్చిన విద్యార్థులకు, ఉత్తమ విద్యార్థి, ఉత్తమ స్కూలు, ఉత్తమ ఉపాధ్యాయులు మూడు విభాగాల్లో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నుండి ఉత్తమ అవార్డులు, రివార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ర్యాంకులతోపాటు క్రమశిక్షణ ఉన్నత ఆశయాలు అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సమావేశానికి డిప్యూటీ డీఈవో సుభాని, రిసోర్స్ పర్సన్ ప్రసాదరావు రావు, ఎంఈఓ జఫ్రెల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

## చెంపలేసుకొని చేసిన పాపాన్ని అంగీకరించకుండా... నిస్సిగ్గుగా సీఎం, డిప్యూటీ సీఎంపై విమర్శలా? : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

◆పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం.. హానికారక మద్యం.. ఇవే జగన్ ఘనతలు



చిలకలూరిపేట (చైతన్యరథం): కల్తీనెయ్యి మహాపాపానికి ఒడిగట్టింది చాలక, నిస్సిగ్గుగా సొంతమీడియా.. వైసీపీనేతలతో జగన్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దుష్ప్రచారానికి తెగబడ్డాడని, తన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు విచారణాసంస్థలు, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై నిందలేస్తూ విష్రప్రచారం చేయిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. దేవాలయ శుద్ధి అనంతరం విలేకరులతో మాట్లాడారు. తర్వాత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులు, కూటమినేతలతో బాపూజీ చిత్రపటానికి ప్రత్తిపాటి నివాళు లర్పించారు.

**కల్తీనెయ్యి మహాపాపం నుంచి తప్పించుకునే వైసీపీ ప్రయత్నాలు.. ఆ పార్టీ క్రిమినల్ రాజకీయాల్లో భాగం**

పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వారికి ఎప్పటికీ భవిష్యత్ ఉండదని, అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు ఎన్నోఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. కల్తీనెయ్యి మహాపాపాన్ని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయడం వైసీపీ క్రిమినల్ రాజకీయాల్లో భాగమేనన్నారు. సిట్ స్పష్టంగా హానికారక రసాయనాలు, ఇతర విషపూరిత కెమికల్స్‌తో తిరుమల లడ్డూలు తయారుచేశారని ఆధారాలతో సహా స్పష్టంగా సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికపై వైసీపీ వక్రభాష్యాలు చెబుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం... హానికారక మద్యం.. ఇవే జగన్ ఐదేళ్ల పాలనా ఘనతలన్నారు.

**తప్పు ఒప్పుకొని లెంపలేసుకోకుండా.. కూటమిపై ఎదురుదాడి చేస్తున్నారు**

చేసిన తప్పు ఒప్పుకొని లెంపలేసుకోకుండా.. కూటమిప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకొని జగన్ విషప్రచారం చేయిస్తున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. కల్తీనెయ్యి వినియోగించారని సిట్ విచారణలో తేలినా కూడా వైసీపీ నేతలు తామే పాపం ఎరుగమన్నట్లు నీతివాక్యాలుమాట్లాడటం సిగ్గుచేటన్నారు.

**బాపూజీ త్యాగనిరతి, అహింసామార్గం భారతావని ఎప్పటికీ మరువదు**

పూజ్య బాపూజీ త్యాగనిరతి, అహింసా మార్గాన్ని భారతజాతి ఎప్పటికీ మర్చిపోలేదని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ప్రత్తిపాటి కొనియాడారు. గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా ఆయన చేసిన కృషి నిరుపమానమని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని కూటమి ప్రభుత్వం ఆచరణసాధ్యం చేస్తోందని, పల్లెల ప్రగతికి నిరంతరం పాటుపడుతోందన్నారు.

## రాజకీయాలంటే వ్యవస్థను మార్చే ఆయుధం.. సేవాభావమే ముఖ్యం

నర్సీపట్నం (చైతన్యరథం): రాజకీయాలంటే కేవలం పదవులు కాదని, సమాజంలో మార్పు తెస్తూ సామాన్యుడికి ఉపయోగపడే విధానాలను రూపొందించే అద్భుతమైన వేదిక అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సీపట్నంలోని తన నివాసంలో అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులతో జరిగిన ఆత్మీయ ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు విజయ్ సమాధానమిచ్చారు. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారని అడగ్గా.. ఒక ఉద్యోగిగా కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగలమని, అదే రాజకీయ నాయకుడిగా అయితే చట్టాలను, వ్యవస్థను మార్చే శక్తి మన చేతిలో ఉంటుందని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం, వారి భావవ్యక్తీకరణ అద్భుతంగా ఉన్నాయని విజయ్ కొనియాడారు. వారి వయసుకి మించిన పరిణితి కనిపించిందని, విద్యార్థులను ఇంతలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు తరాలకు ఆయన దిశానిర్దేశం చేస్తూ.. పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, భారత రాజ్యాంగ పీఠిక గురించి తెలుసుకోవాలని సూచించారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం: రావిపాటి

గుంటూరు (చైతన్యరథం): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ స్పష్టం చేశారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో పూర్వ విద్యార్థులైన దాతలు (జీజీహెచ్) నందు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ కానూరి- జింకానా సహకారంతో నిర్మించబడిన మాత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి గుంటూరు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ వద్ద జిల్లా ముఖ్యనేతలు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులతో పాటు మర్యాదాపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని రావిపాటి సాయికృష్ణ తెలిపారు.

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**గుండ్రా సతీష్ రెడ్డి సేవలు అభినందనీయం సోమశిలలో ఉచిత కంటి శస్త్ర చికిత్స మొబైల్ బస్సు యూనిట్లను ప్రారంభించిన మంత్రి ఆనం, 5.32 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నట్లు వెల్లడి**

సోమశిల : జనవరి 30: పేదలకు మెరుగైన కంటి చూపు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

శుక్రవారం సోమశిలలో గుండ్రా సతీష్‌రెడ్డి నేతృత్వంలో హెల్పింగ్ హార్ట్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స మొబైల్ బస్సు యూనిట్లను మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ: శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో సోమశిలలోనే మూడు రోజుల పాటు పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి చూపు అందించేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల ఆత్మకూరులో గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ద్వారా సుమారు 600 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం సంతోషకరమని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి సతీష్‌రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని మంత్రి ప్రశంసించారు.



### పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత

పేదల వైద్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.5.32 కోట్లతో 22 ఆరోగ్య భవనాలు నిర్మిస్తున్నామని, గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన భవనాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. మరో ఆరు నూతన ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించామని వెల్లడించారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### సోమశిలలో టెంపుల్ టూరిజం అభివృద్ధి

సోమశిలను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. త్వరలోనే అప్రాన్, హై లెవల్ కెనాల్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సోమశిలలో బోటింగ్, అతిథి భవనాలు, హోటళ్ల నిర్మాణాల కోసం పర్యాటక శాఖ అధికారులతో కలిసి త్వరలో పర్యటిస్తామని అన్నారు. సోమేశ్వరాలయాన్ని పూర్తి చేసి పెంచలకోనతో అనుసంధానం చేసి టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. అన్ని సౌకర్యాలు గల క్యారవాన్‌లతో టెంపుల్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

అనంతసాగరం మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్న ఔత్సాహికులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సుమారు రూ.50 లక్షలతో సోమశిలలో ఒక్క ఇంచు కూడా మట్టి రోడ్డు లేకుండా సిమెంటు రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. తన హయాంలోనే సోమశిలలో గిరిజన గురుకుల పాఠశాల, ఐటీఐ కళాశాలలను నెలకొల్పామని గుర్తుచేశారు. అన్ని విధాల సోమశిలను అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, తాళ్లూరి గిరినాయుడు, స్థానిక నేతలు రమణారెడ్డి, లక్ష్మిరెడ్డి, విజయ నర్సింగ్ రెడ్డి, శంకర్ నేత్రాలయ సభ్యులు రంజిత్, వైద్యులు గజేంద్ర కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా ఐడీఎస్‌ఎంటీ కాలనీ

కావలి, (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఐడీఎస్‌ఎంటి కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. కావలి పట్టణం 29వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే గారు "ఇంటింటికీ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీనగర్ ప్రాంతంలోపర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ డస్ట్ బిన్‌లను గృహ యజమానులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు అక్కడికక్కడే తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1993లో ఐడీఎస్‌ఎంటి స్కీమ్ కింద ఏర్పాటు చేసిన బాపూజీనగర్ లేఔట్‌లో పాలకుల నిర్లక్ష్యం కారణంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. దాదాపు 29 ఏళ్లుగా ఈ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా బాపూజీనగర్ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో 60 అడుగుల ప్రధాన రోడ్డుకు రూ.1 కోటి, ఐడీఎస్‌ఎంటి ప్లాట్ల నిధుల నుంచి రూ.3.5 కోట్లు, నుడా నిధుల కింద రూ.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ



పనులన్నీ టెండర్ దశలో ఉన్నాయని, రాబోయే ఆరు నుంచి ఏడు నెలల్లో అన్ని సిమెంట్ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారాయణ చొరవతో కావలి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అన్ని బజార్లలో సర్వే చేపట్టామని, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, పాత డ్రైనేజీలను గుర్తించి నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయి రామ్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ వసంత రావు, పలు శాఖల అధికారులు, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఏనాటిదో కల.. కనిగిరికొచ్చిన రైలు

కనిగిరి, (చైతన్యరథం): నడికుడిశ్రీ కాళహస్తిరైల్వే బ్రాడ్ గేజ్ లైన్ కనిగిరి వరకూ పూర్తి కావడంతో వచ్చిన రైలును చూసి ఆ ప్రాంత వాసుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఎన్నో ఏళ్ల కల...ఇన్నాళ్ల నిరీక్షణఈ రోజు నిజమైన ఆనందం అంటూ సంతోషం వ్యక్తం చేసి రైల్వే స్టేషన్ వద్ద సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై వారిలో కలిసిపోయారు. కనిగిరి రైల్వే స్టేషన్‌లో భారీ జన సమూహంతో తిరునాళ్లను తలపించింది.




## శ్రీవారినే వంచించిన మహాపాపి జగన్‌రెడ్డి

**ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అవినీతి అక్రమాలు జరిగాయని వైసీపీ ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వాడింది ముమ్మాటికి కల్తీ నెయ్యి అని ,ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసి తీరని పాపం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ ధ్వజమెత్తారు. అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలలో కల్తీ నెయ్యి 59.71 లక్షల కేజీల కల్తీ నెయ్యితోనే 234 కోట్ల రూపాయలు దోచేసిన వైనాన్ని సిట్ అధికారులు బయటపెట్టారని ఆయన తెలిపారు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్న సిబిఐ సీట్ అధికారులు కూడా ఇదే విషయాన్ని నిర్ధారించారని ఆయన తెలిపారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఈ విషయం పై ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు చుక్క పాలు లేకుండా రసాయనాలతోనే ఆ పవిత్ర పదార్థాలతో కోట్లాది లడ్డు తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారని ఆయన విమర్శించారు తిరుమలలో లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యితో తయారు చేశారని జగన్ ముఠా హస్తముందని సిట్ అధికారులు తేల్చారని ఆయన తెలిపారు కల్తీ నెయ్యితోనే స్వామి వాఆ కల్తీ నెయ్యితోనే స్వామి వారి ప్రసాదాలు తయారుచేశారని సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్న సీబీఐ, సిట్ అధికారులు కూడా నిర్ధారించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారుచేసి మహాపాపానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు స్వామి వారి ప్రసాదాల్లో ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వు ఉందన్న ఎన్డీడీబీ నివేదికను కూడా సిట్ ధృవీకరించిందని ఆయన తెలిపారు స్వామి వారి ప్రసాదాల్లో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని, ఎన్డీడీబీ నివేదిక తప్పని చెప్పే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డికి గానీ, వైసీపీ నేతలకు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్ డి డి బి. టీటీడీకి ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు కలిసిందన్న విషయాన్ని కూడా పొందుపరిచారని, కల్తీ నెయ్యి అని నాటి టీటీడీ ఈవోకి అధికారికంగా ల్యాబ్ నివేదిక ఇచ్చినా ఎటువంటి చర్య తీసుకోలేదని ఆయన విమర్శించారు హోటల్లో గ్లాస్ నచ్చలేదంటే వెంటనే మార్చేస్తారు. అలాగే వైసీపీ హయాంలో టెండర్ నిబంధనలు నచ్చలేదంటే గ్లాస్ మార్చినంత సులువుగా మార్చేశారని. 2019, 24 మధ్య టీటీడీలో టెండర్ నిబంధనలను వైసీపీ ముఖ్యుల సిఫారసులతో ఇష్టానుసారంగా మార్చారని ఆయన విమర్శించారు. కల్తీ నెయ్యి తయారు చేసేందుకు మెనోగ్లిజరైడ్ పామాయిల్ ను ఎవరెవరి వద్ద కొన్నారో కూడా సాక్షాధారణంతో సహా బయటపడిందని ఆయన తెలిపారు జగన్ కంపెనీలోని హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు వచ్చి చేరిన విధంగానే కల్తీ నెయ్యి వ్యవహారం కూడా వైసీపీ పెద్దలకు హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు ముట్టాయని ఆయన విమర్శించారు వైష్ణవి డైయిరీ బోలే బాబా డెయిరీల నుంచి కోట్లాది రూపాయలను హవాలా మార్గంలో వైసీపీ నేతలకు చేరాయని ఆయన విమర్శించారు.

# నంద్యాలలో ప్రజాదర్బార్



## పాల్గొన్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫోన్ కాల్స్ ద్వారా వెంటనే పరిష్కరించగల సమస్యలను ప్రజాదర్బార్ వేదిక నుంచే పరిష్కరించారు. మిగతా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



గ్రీవెన్స్- డే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నిర్వహించారు. జిల్లా నుండి తరలి వచ్చిన ప్రజలు పలు సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించి,తక్షణమే ఆయా సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎప్పటికప్పుడు హాస్టళ్ల తనిఖీ

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం జిల్లా గుత్తి పట్టణ కేంద్రంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కుష్బూ కొఠారితో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, జిల్లాలోని బీసీ హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని





చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేస్తున్న ఎంపీ వేమిరెడ్డి దంపతులు

సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించి, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ఈడీతో అభివృద్ధి పనులపై చర్చ

జిల్లాలో దోబీ ఘాట్ నిర్మాణం, బీసీ భవన్ ,కాపు భవనాల అభివృద్ధి అంశాలపై బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీ రామ సుబ్బారెడ్డి గారితో మంత్రి సవిత గారు చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రారంభమైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### పామిడి టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై సమీక్ష

అలాగే పామిడి పట్టణంలోని టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి అంశంపై హ్యాండ్‌లూమ్ ఏడీతో మంత్రి సవిత గారు చర్చించి, చేనేత రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి

కోవూరు, (చైతన్యరథం): జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయములో నెల్లూరు నగర ఇంచార్జి మేయర్ పి రూప్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య తదితరులతో కలసి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో టీడీపీ నెల్లూరు నగర అధ్యక్షులు మామిడాల మధు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, కంచి జ్ఞానేంద్ర, దర్శి హరికృష్ణ, ఇంతియాజ్, నెల్లూరు మురళి, సాబీర్ ఖాన్, మనుబోలు శ్రీధర్ రెడ్డి, కొల్లూరు బాలకృష్ణ, బ్రహ్మం గుప్తా ,దోర్నాల హరిబాబు, ఈదర శ్రీనివాసులు, సురేష్ (రాజా), ధర్మవరపు గణేష్, ఖజానా బ్రహ్మయ్య, బి వి లక్ష్మీ, దోర్నాల హరిబాబు, గోవింద రాజులు, సుశీల, శ్రీదేవి, వనజా రెడ్డి, ఉప్పు భాస్కర్, నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# నీకు క్లీన్ చిట్ ఏ నివేదిక ఇచ్చింది జగన్ రెడ్డీ



## జగన్, వైసీపీ, సాక్షి దుష్ప్రచారాలపై మరోసారి విరుచుకుపడిన ఎంఎస్ రాజు

అనంతపురం, (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలను అబద్దాలతో మోసం చేసినట్లు, తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని కూడా మోసం చేయాలని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, జోగి రమేష్, పేర్ని నాని, రోజా ప్రయత్నాలు చేస్తున్నారని...ఇది మహాపాపం అని మడకశిర శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు, సాక్షి మీడియా కట్టు కథలతో, అబద్దాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తోందని, ప్రజలు ఎవరూ వీళ్లను నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. అనంతపురంలోని తమ నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ శ్రీవారి లడ్డూల్లో హానికర రసాయనాలతో కల్తీకి పాల్పడ్డారన్నారు. సీబీఐ సిట్ నివేదికలో శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని...ఆ నెయ్యిలో ఎక్కడా పాలు, వెన్నతో చేసిన నెయ్యి కనబడలేదని....ప్రమాదకరమైన రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యిలాంటి పదార్థాన్ని వాడారనే విస్తుపోయే వాస్తవాలను బయటపెట్టిందన్నారు. కల్తీ నెయ్యితో 20కోట్ల లడ్డూలు చేశారని నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయి. కానీ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి అబద్దాలు, అసత్య ఆరోపణలు, ఎదురుదాడితో ప్రజల కళ్లు కప్పాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇది చాలా దుర్మార్గం. తప్పు చేసిన వారే తప్పు చేయలేదని నిస్సిగ్గుగా చెబుతున్నారని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఏకంగా మృత్యుంజయ హోమంతో తమ నాటకాలను రక్తికట్టించే ప్రయత్నాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. వీళ్లు ఎన్ని డ్రామాలు రక్తి కట్టించినా నివేదికల్లోని ప్రతి పేజీ...జగన్ రెడ్డి, సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, గత వైసీపీ ప్రభుత్వం వైపే వేళ్లు చూపిస్తున్నాయన్నారు.

### ఓట్ల కోసం జగన్ రెడ్డి నీచ రాజకీయాలు

శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంతో హిందువుల మనోభావాలు, ఆచారాలు, టీటీడీ పవిత్రత, ప్రతిష్టలపై దుర్మార్గమైన దాడి చేసిన జగన్మోహన్ రెడ్డి....తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం తాపత్రయపడుతున్నాడని అన్నారు. హిందువుల ఓట్లు కాపాడుకునేందుకు నోటికి ఎన్ని అబద్దాలు వస్తే అన్ని అబద్దాలు చెబుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను అబద్దాలతో నమ్మించినట్లుగా....ఇప్పుడు కూడా అదే విధంగా అబద్దాలనే ఆయుధంగా చేసుకుని జగన్మోహన్ రెడ్డి వాస్తవాలపై దాడికి దిగాడని ధ్వజమెత్తారు. వివేకా హత్య, కోడికత్తి లాంటి డ్రామాలను అబద్దాలతో రక్తికట్టించి, ప్రజలను నమ్మించి, ప్రజలను వాస్తవాల నుండి పూర్తిగా ప్రక్కదారి పట్టించిన జగన్....నేడు అదేవిధంగా శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలోనూ వ్యవహరిస్తున్నాడన్నారు. వైసీపీ 5ఏళ్ల పాలనలో కల్తీ మద్యంతో వ్యాపారం చేసి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచి, లక్షలాదిమంది అమాయకుల ఆరోగ్యాలకు తూట్లు పొడిచి, అంతకుమించి అనే విధంగా శ్రీవారి లడ్డూలో వాడే నెయ్యిలోనూ కల్తీకి ఒడిగట్టి...శ్రీవారిని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను, హిందువుల మనోభావాలను దెబ్బతీశాడని విరుచుకుపడ్డా రు.

### హిందూ మతంపై గౌరవాభిమానాల్లేవు

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి హిందూమతంపై ఎలాంటి గౌరవం, అభిమానం, భక్తిభావం లేవు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు, రాములవారి విగ్రహాలపై దాడులు, అంతర్వేది రథం తగులబెట్టిన ఘటన, అమ్మవారి ఆలయంలో వెండి సింహాల దొంగతనం వంటి కీలకమైన అంశాల్లో ఒక్క విషయంపై కూడా జగన్ నోరెత్తలేదు..ప్రజలకు వాస్తవాలు చెప్పలేదు. వెంకటేశ్వరస్వామివారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక్కసారి కూడా సాంప్రదాయబద్దంగా పట్టువస్త్రాలు సమర్పించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీవారి పట్టువస్త్రాలు సమర్పించని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఒక్కరే నీచ చరిత్రను మూటకట్టుకున్నాడు. శ్రీవారిపై గౌరవం ఉంటే ఈ విధంగా లడ్డూలో కల్తీకి పాల్పడి, వందలకోట్లు దండుకునేవాడు కాదన్నారు. 2019కి ముందు ఉన్న నిబంధనలను జగన్ ఎందుకు సడలించాడన్నారు. 1లీటరు కూడా ఉత్పత్తి కెపాసిటీ లేని కంపెనీలకు నెయ్యి సరఫరా టెండర్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం నంబర్ -- 351ని ఆధారంగా చేసుకుని నిబంధనలు సడలించి ఈ మహాపాపానికి జగన్ రెడ్డి ఒడికట్టినట్లు నివేదికలు చెబుతుంటే, నేడు ఏమీ తెలియని అమాయకుడిలా జగన్ మాట్లాడడం అత్యంత దుర్మార్గమన్నారు.

### జగన్, బ్యాచ్ క్షమాపణలు చెప్పాల్సిందే

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవారి దేవాలయంలో మహాపాపాలు చేసిన జగన్మోహన్ రెడ్డి తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి. వైసీపీ పాలనలో పనిచేసిన టీటీడీ ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, నేడు శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడుతున్న జోగి రమేష్, పేర్ని నాని, రోజా లాంటి వారు కూడా రాష్ట్ర ప్రజలకు, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. వైసీపీ 5ఏళ్ల పాలనలో జగన్ మరియు వైసీపీ నేతలు టీటీడీని ఒక ఆదాయ వనరుగా చేసుకుని అపచారాలు చేశారు. రోజుకు వందల సంఖ్యలో దర్శనాలు చేయించి రోజా, ఇతర వైసీపీ నేతలు తమ జేబులు నింపుకున్నారు. వీళ్లను ఆ భగవంతుడు క్షమించడు. ఇప్పటికైనా

# మహిళల ఆరోగ్యంపై సుప్రీం కీలకతీర్పు

## శానిటరీ సౌకర్యాల కల్పనకు ఆదేశాలు

మహిళల ఆరోగ్యం విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది.. నెలసరి పరిశుభ్రత కూడా ప్రాథమిక హక్కేనని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, గోప్యతా హక్కుల్లో ఇది అంతర్భాగమని తీర్పులో పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, పాఠశాలలకు పలు ఆదేశాలు జారీ చేసింది.

పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించాలని, కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషను విచారించిన సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. అన్ని పాఠశాలల్లో విద్యార్థినులకు పర్యావరణహితమైన శానిటరీ ప్యాడ్‌ను ఉచితంగా అందించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. "ఈ తీర్పు న్యాయవ్యవస్థలో భాగమైన వారికోసం మాత్రమే కాదు. సహాయం అడిగేందుకు సంకోచించే



విద్యార్థినులు, నిధుల కొరత కారణంగా సహాయం చేయలేని స్థితిలో ఉన్న ఉపాధ్యాయుల కోసం కూడా. నిస్సహాయ స్థితిలో ఉన్నవారిని మనం ఎలా రక్షిస్తున్నామనే దానిని పురోగతిగా పరిగణిస్తారు" అని సుప్రీం ధర్మాసనం తీర్పులో భాగంగా వ్యాఖ్యానించింది.

విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరుగా టాయిలెట్స్ ఉండేలా చూడాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దివ్యాంగుల అవసరాలకు తగినట్లుగా ప్రత్యేక టాయిలెట్లు ఉండాలని పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ ఆదేశాలను పాటించాలని స్పష్టం చేసింది. బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్ల ఏర్పాటు లేకపోతే ప్రైవేటు పాఠశాలలు గుర్తింపు కోల్పోవాల్సి ఉంటుందని. ఈ సందర్భంగా హెచ్చరించింది. బాలికలు, మహిళల నెలసరి పరిశుభ్రతను పొందే హక్కును ఒక దాతృత్వంగా చూడొద్దని ధర్మాసనం పేర్కొంది. బాలికలకు ఉచిత శానిటరీ ప్యాడ్స్, టాయిలెట్ల సౌకర్యాన్ని కల్పించడంలో విఫలమైతే.. ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేస్తామని హెచ్చరికలు చేసింది. ఈ సౌకర్యాల లేమి, నెలసరి విషయంలో ఉన్న అపోహలు బాలికల ఆరోగ్యం, విద్య, గోప్యతను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంది.

# సోషల్ మీడియా వినియోగంపై ప్రభుత్వ ఉద్యోగులకు బీహార్ ప్రభుత్వ షరతులు

ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫేస్బుక్, ఎక్స్, ఇన్స్టాతోపాటు యూట్యూబ్ వంటి ఆన్లైన్ వేదికల్లో ప్రవర్తనపై మార్గదర్శకాలను రూపొందించింది. ఉన్నతస్థాయి నుంచి కింది స్థాయి వరకు ఉద్యోగులందరికీ ఇవి వర్తిస్తాయని స్పష్టం చేసింది. దీనికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే ఉద్యోగుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించే ఉద్దేశం లేదని, డిజిటల్ వేదికల్లో హుందాగా వ్యవహరించేలా చూడడమే తమ ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది. తాజా మార్గదర్శకాల ప్రకారం.. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి సోషల్ మీడియా ఖాతా తెరవాలంటే




సంబంధిత శాఖ ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే. నకిలీ ఖాతాలు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించే ప్రసక్తే లేదు. అధికారిక హోదా, ప్రభుత్వ లోగో లేదా హోదాకు సంబంధించి ఎటువంటి పోస్టులూ ఆన్లైన్లో పెట్టకూడదు. వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలకు ప్రభుత్వ ఈ-మెయిల్ ఐడీలు లేదా ప్రభుత్వ ఫోన్ నంబర్లను వాడకూడదు. ఉద్యోగుల వ్యక్తిగత అభిప్రాయాలకు ప్రభుత్వ హోదాతో సంబంధం లేదని స్పష్టంగా చెప్పడమే దీని ఉద్దేశం.

అశ్లీలంతో పాటు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే కంటెంట్, కుల, మతాలను లక్ష్యంగా చేసుకొని చేసే పోస్టులపై నిషేధం వర్తిస్తుంది. .అధికారిక కార్యక్రమాలు, సమావేశాల వీడియోలు, ఫొటోలు కూడా ఆన్లైన్లో షేర్ చేయకూడదు. ఎటువంటి కంటెంట్ పోస్టు లేదా షేర్ చేయవచ్చనే దానిపై నిబంధనలను స్పష్టంగా పేర్కొన్నట్లు బీహార్ ప్రభుత్వం చెప్పింది.

# మహారాష్ట్రలో మారుతున్న రాజకీయాలు

## ఎన్సీపీ వర్గాల విలీనం, సీఎంతో భేటీ



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఆకస్మిక మరణం తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్సీపీకి చెందిన రెండు వర్గాలు విలీనమయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి రెండో వారంలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండు వర్గాలను విలీనం చేసే ఉద్దేశంతో గత కొంతకాలంగా అజిత్ పవార్ తన బాబాయ్ శరద్ పవార్‌తో అనేకమార్లు భేటీ అవుతూ వచ్చారట. వర్గానికి చెందిన సుప్రియా సూలే, జయంత్ పాటిల్ కూడా చర్చలు జరిపారు. ఈ పరిణామాల గురించి సీనియర్ భాజపా నేతలకు కూడా సమాచారం ఇచ్చారని, ఆ వివరాలు వెల్లడించారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పుడు పార్టీ బాధ్యతలు చేపట్టే అవకాశాలున్న వారి జాబితాలో శరద్ పవార్‌తో పాటు అజిత్ సతీమణి సునేత్ర పవార్, సీనియర్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, అజిత్ వర్గానికి చెందిన ప్రఫుల్ పటేల్ ఉన్నారని సమాచారం. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో శరద్ పవార్, అజిత్ పవార్ నాయకత్వాల్లోని ఎన్సీపీ వర్గాలు కలిసిపోటీ చేసిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఆ నిర్ణయాలు తీసుకున్నామని అప్పట్లో అజిత్ వెల్లడించారు. ఈ నిర్ణయం ఎన్నికల్లో ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా.. రెండు వర్గాలు ఒక్కటవుతాయనే ప్రచారం మాత్రం ఊపందుకుంది.

### ఫడణవీసును కలిసి ఎన్సీపీ నేతలు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను ఎన్సీపీ నేతలు శుక్రవారం కలిశారు. సీఎం నివాసంలో గంటన్నరపాటు చర్చలు జరిపారు. వారిలో ఛగన్ భుజ్బల్, ప్రఫుల్ పటేల్, ధనుంజయ్ ముండే వంటి వారున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అజిత్ మరణంతో నాయకత్వ లోటును ఎదుర్కొంటున్న నేతలు ఏ అంశాలపై చర్చించారో తెలియాల్సి ఉంది.



### ఆఖరి నిముషంలో చావు పిలుపు

# పైలట్ విషాద గాధ

మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తోపాటు మరో నలుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్ సుమిత్ కపూర్ ఒకరు. ప్రమాణానికి గురైన విమానానికి పైలట్ ఇన్ కమాండ్‌గా వ్యవహరించారు. అయితే, వాస్తవానికి ఆరోజు విమానం నడపాల్సింది సుమిత్ కాదట. చివరి నిమిషంలో ఆయన విధులకు వెళ్లాల్సి వచ్చిందని కెప్టెన్ స్నేహితులు మీడియాకు తెలిపారు."షెడ్యూల్ ప్రకారం అజిత్ పవార్ విమానం నడపాల్సిన పైలట్ రోజు ట్రాఫిక్లో చిక్కుకుపోయారు. దీంతో టేకాఫ్‌కు కొన్ని గంటల ముందు సుమిత్‌కు పిలుపొచ్చింది. తప్పనిసరిపరిస్థితుల్లో విధులకు వెళ్లారు. ఉదయం 8 గంటలకు ముంబయి నుంచి బయల్దేరాడు. గంటలోపే ఇలాంటి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతాడని మేం ఊహించలేదు. సుమిత్ కొన్ని రోజుల కిందటే హాంకాంగ్ నుంచి వచ్చాడు. పైలట్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని దర్యాప్తు వర్గాలుచెబుతున్నాయి. సుమిత్. అలాంటి పొరపాట్లు చేస్తాడని మేం అనుకోవట్లేదు. విమానం నడపడంలోఅతడికి అపార అనుభవం ఉంది. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాం" అని సుమిత్‌స్నేహితులు తెలిపారు. ఢిల్లీకి చెందిన 62 ఏళ్ల సుమిత్ కపూర్.. ఎయిర్ఫోర్స్ బాల్ భారతిలో స్కూలింగ్ పూర్తిచేశారు. అనంతరం ఆధునాతన శిక్షణ కోసం కెనడా వెళ్లారు. సహారా ఎయిర్లైన్స్, జెట్ ఎయిర్వేస్ వంటి సంస్థల్లో పనిచేశారు. గత ఐదేళ్లుగా వీఎస్ఆర్ ఏవియేషన్ సంస్థలో పనిచేస్తున్నారు. తన కెరీర్లో 15 వేల గంటలకు పైగా విమానం నడిపిన అనుభవం ఉంది. సుమిత్ కుమారుడు. అల్లుడు కూడా.

# శబరిమల బంగారం కేసులో కీలక పరిణామం

### సిట్ విచారణకు సినీనటుడు జయరామ్



శబరిమల ఆలయం బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్‌ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో 2013లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో ఆయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. దీనికి సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వీరి మధ్య ఏవైనా ఆర్థికలావాదేవీలు జరిగాయా అనే కోణంలో కూడా విచారించిందని వెల్లడించాయి. కేరళలోని శబరిమల ఆలయంలో ద్వారపాలకుల విగ్రహాలు, గర్భగుడి తలుపుల నుంచి బంగారం అదృశ్యం కావడంపై సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి 12 మందిని సిట్ అరెస్టు చేసింది. నటుడు జయరామ్ "అల వైకుంఠపురములో' 'హేయ్ నాన్న', 'గుంటూరు కారం', 'మిరాయ్'". 'కాంతార' వంటి పలు సినిమాల్లో కీలకపాత్రల్లో కనిపించారు.

# నిజాం నగలు సురక్షితం

### కేంద్ర ప్రభుత్వ స్పష్టీకరణ

నిజాం నగలు కేంద్ర రిజర్వ్ బ్యాంక్ వద్ద సురక్షితంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ ఆభరణాల చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ ప్రాముఖ్యతను గుర్తించి అధిక భద్రత మధ్య వాటిని ఉంచామని పేర్కొంది. ఈ వివరాలను రాజ్యసభలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాతపూర్వకంగా వెల్లడించారు. వాటిని హైదరాబాద్లో ప్రజల సందర్శనకు ఉంచే అంశంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. నిజాం పాలకులకు చెందిన 173 అద్భుతమైన ఆభరణాలు, 1985 నుంచి ఆర్బీఐ వాల్ట్లోనే భద్రంగా ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసా..? అని కొందరు సభ్యులు మంత్రిని ప్రశ్నించారు. దీనికి ఆయన తెలుసని బదులిచ్చారు. నిజాంలు హైదరాబాద్‌ను పాలించారు. స్వాతంత్ర్యానంతరం ఈ భూభాగం భారత్లో విలీనమైంది.



# నిఫా వైరస్‌పై కేంద్రం అప్రమత్తం

## భయం లేదన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ




భారత్‌లోని పశ్చిమబెంగాల్లో ఇటీవల ఇద్దరికి నిఫా వైరస్ సోకడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం వైరస్ వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ వైరస్ వ్యాప్తిపై భయంతో చైనా థాయ్‌ల్యాండ్, నేపాల్, మలేసియా, తైవాన్ వంటి దేశాలు తమ దేశంలోకి వచ్చే భారతీయులకు 'నిఫా' స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించాయి. దీనిపై ప్రపంచ ఆరోగ్యసంస్థ స్పందిస్తూ, భారత్లో నిఫా ప్రభావం తక్కువగానే ఉందని.. దానితో ప్రమాదమేమీ లేదని ప్రపంచ దేశాలకు తెలిపింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి భారత్ వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ వైరస్ వల్ల భారత్‌పై ప్రయాణ, వాణిజ్య పరిమితులు విధించాల్సిన అవసరం లేదని డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ దేశాలకు సూచించింది. ఈ నిఫా వైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాపిస్తున్నట్లు ఆధారాలు ఏమీ లేవని.. దీనివల్ల ప్రపంచదేశాలకు ప్రమాదం తక్కువేనని తెలిపింది. వ్యాధి బారిన పడిన ఇద్దరు వ్యక్తులు ఎటువంటి ప్రయాణాలు చేయలేదని భారత ప్రభుత్వం తెలిపినట్లు పేర్కొంది.

అందువల్ల ఇది భారత్లోని ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపించే అవకాశం లేదని పేర్కొంది. భారత్లో నిఫా వైరస్ వ్యాప్తి వేళ పొరుగుదేశం చైనా అప్రమత్తమైంది. భారత్ సహా వైరస్ ప్రభావిత ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణికులకు చైనా విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభించింది. ఇప్పటివరకైతే తమ దేశంలో నిఫా కేసులేవీ నమోదు కాలేదని చైనాలోని వ్యాధి నియంత్రణ, నిర్మూలనా కేంద్రం ఇటీవల వెల్లడించింది.

# టిక్‌టాక్ స్టార్ ఖాబీ లేమ్ మరో సంచలనం

### రిచ్ స్పార్కెల్ హోల్డింగ్స్‌తో భారీ డీల్



ప్రముఖ టిక్‌టాక్ స్టార్ ఖాబీ లేమ్ అందరికీ సుపరిచితమే. తాజాగా ఆయన రిచ్ స్పార్కెల్ హోల్డింగ్స్ అనే సంస్థతో రూ.8,980 కోట్లకు ఓ డీల్ కుదుర్చుకున్నారు. కృత్రిమమేధను ఉపయోగించి తనలాంటి ఒక డిజిటల్ ట్విన్‌ను తయారుచేసి, ఉపయోగించుకునేందుకు సంబంధించిన ఒప్పందం ఇది. కొవిడ్-19 సమయంలో నిశ్శబ్ద స్పందనలతో ప్రపంచవ్యాప్తంగా ఖాబీ పాపులర్ అయ్యారు. ఆయన తాజా ఒప్పందం ప్రకారం.. రిచ్ స్పార్కెల్ సంస్థ ఖాబీ ముఖ కవళికలు, వాయిస్, హావభావాలతో ఓ ఏఐ డిజిటల్ ట్విన్‌ను రూపొందిస్తుంది. అది పలు భాషల్లో టిక్‌టాక్ స్టోరీకి డూప్లికేట్‌గా కంటెంట్ రూపొందించనుంది. ఈ ఒప్పందంతో ఏటా 4 బిలియన్ డాలర్ల వ్యాపారం జరగనుందని ఆ సంస్థ అంచనా వేసింది. ఇన్ఫ్లూయెన్సర్ల మార్కెట్లో ఇప్పటివరకు జరిగిన అతి పెద్ద వ్యక్తిగత బ్రాండ్ లైసెన్స్ ఒప్పందాల్లో ఇది కూడా ఒకటి.

### నిశ్శబ్ద స్పందనలతో పాపులర్..

ఇటాలియన్ కు చెందిన ఈ టిక్‌టాక్ స్టార్ కొవిడ్ సమయంలో బాగా పాపులర్ అయ్యారు. ఓ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా ఉన్న తను ఉద్యోగం కోల్పోవడంతో వీడియోలు చేయడం ప్రారంభించాడు. నిశ్శబ్ద స్పందనలతో వీడియోలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాగ్రామ్లో 1.7 కోట్లకు పైగా, టిక్‌టాక్ లో 16 కోట్ల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు.

# క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడి దూకుడు

### ఆ దేశానికి చమురు అమ్మితే టారిఫ్‌లు విధిస్తానని బెదిరింపులు



క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దేశానికి చమురు విక్రయించే ఏ దేశంపైనైనా టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ఆయన సంతకం కూడా చేశారు. క్యూబా విషయంలో జాతీయ అత్యవసర పరిస్థితి కింద ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఈ తాజా ఉత్తర్వులు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ తాజా చర్య మెక్సికోపై ఒత్తిడి పెంచనుంది. క్యూబా ప్రభుత్వం నుంచి దూరం కావాలని దానిపై ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఇటీవల మెక్సికో దేశాధ్యక్షురాలు క్లాడియా షేన్ బామ్ మాట్లాడుతూ.. క్యూబాకు చమురు రవాణాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, అమెరికా ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.

### కెనడా విమానాలపై 50శాతం టారిఫ్‌లు

అమెరికా, కెనడాల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.. కెనడాపై ట్రంప్ మరోసారి టారిఫ్ బెదిరింపులకు పాల్పడ్డారు. అమెరికాలోకి దిగుమతయ్యే కెనడాకు చెందిన విమానాలపై 50శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. జార్జియా కేంద్రంగా పనిచేస్తున్న అమెరికాకు చెందిన గల్ఫ్ స్ట్రీమ్ ఏరోస్పేస్ జెట్లకు సర్టిఫై చేసేందుకు కెనడా నిరాకరించిందని ట్రంప్ ట్రూత్ సోషల్లో పేర్కొన్నారు. దీన్ని వెంటనే సరిదిద్దుకోకపోతే... టారిఫ్లు విధిస్తానని హెచ్చరించారు. వీటిపై కెనడా ఇంకా స్పందించలేదు. కాగా.. ఇటీవల చైనాతో ట్రేడ్ డీల్‌పై ముందుకెళ్తే ఆ దేశ దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

# ఇమ్రాన్‌కు చికిత్స చేయించాం

### పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అతావుల్లా తరార్ వెల్లడి

పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ (పీటీఐ) వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు గత వారమే ఆసుపత్రిలో చికిత్స చేయించినట్లు ఆ దేశ సమాచారశాఖ మంత్రి అతావుల్లా తరార్ వెల్లడించారు. 'ఇమ్రాన్ ఖాన్ కంటి సమస్యతో బాధపడుతున్నట్లు తెలియగానే జైలుకు వైద్యుడిని పిలిపించి చూపించాం. ఆయన సూచన మేరకు అత్యంత భద్రత నడుమ పాకిస్థాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్కు (పిమ్స్) తరలించాం. అక్కడ ఆయన కంటికి వైద్యులు చికిత్స చేశారు. అది పూర్తి కాగానే మళ్లీ జైలుకు తీసుకెళ్లాం. చిన్న కంటి సమస్య మినహా ఆయన పూర్తి ఆరోగ్యంతోనే ఉన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేవు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు' అని గురువారం మంత్రి పేర్కొన్నారు. జైలులో ఉన్న తమ నేత ఇమ్రాన్ ఖాన్ తీవ్రమైన కంటి సమస్యతో బాధపడుతున్నారని, వెంటనే ఆయనకు చికిత్స అందించకపోతే శాశ్వతంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందని పీటీఐ నేతలు మంగళవారం ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి నుంచి వివరణ వచ్చింది. అవినీతి కేసులో దోషిగా తేలడంతోపాటు ఇతర కేసుల్లో నిందితుడిగా ఉన్న 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలులో ఉంటున్నారు.

# కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం

### పార్లమెంటు సభ్యుడు సహా 15 మంది మృతి

కొలంబియాలో జరిగిన విమాన ప్రమాదంలో ఒక పార్లమెంటు సభ్యుడు సహా 15 మంది మరణించారు. కుకుటా నుంచి ఒకానాకు వెళ్తున్న విమానం ఈశాన్య కొలంబియాలోని నోర్టే డి శాంటాండర్ ప్రావిన్స్ లోని పర్వత ప్రాంతంలో కుప్పకూలింది. ప్రమాదానికి గురైన విమానం... ప్రభుత్వ విమానయాన సంస్థ శాటెనా ఎయిర్ లైన్స్‌కు చెందిన బీచ్ క్రాఫ్ట్ 1900 డీగా తెలుస్తోంది. హెచ్కే4709 నంబరుగల ఈ విమానం.. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా నుంచి 13 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బందితో బయల్దేరింది. చివరకు కొలంబియా, వెనెజువెలా సరిహద్దు సమీపంలోని పర్వత ప్రాంతంలో కూలిపోయినట్లు తేలింది. మృతి చెందిన వారిలో పార్లమెంటు సభ్యుడు డయోజెనెస్ క్వింటెరో (36) ఉన్నారు.



# భారత్ అమెరికా పాలకులకు భారీ బహుమతుల కథే వేరు

భారత్ నుంచి మన నేతలు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు మర్యాదపూర్వకంగా అక్కడి నేతలకు బహుమతులు తీసుకువెళుతుంటారు. ప్రధాని మోదీ సహా భారత్‌కు చెందిన నేతలు అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, ఇతర నేతలకు ఇచ్చిన గిఫ్టుల జాబితాను ఆ దేశ విదేశాంగశాఖ విడుదల చేసింది. 2024 క్యాలెండర్ సంవత్సరానికి చెందిన ఈ లిస్ట్లో 2024లో మోదీ బైడెన్కు బహూకరించిన 'స్టెర్లింగ్ సిల్వర్ మెటల్ ట్రైన్ సెట్, మాజీ ప్రథమ మహిళ జిల్ బైడెన్కు అందజేసిన కశ్మీర్ పాష్మిన్ షాల్, యూఎస్ మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన 'లార్డ్ కృష్ణ రాస్ లీలా సిల్వర్ బాక్సులను నేషనల్ ఆర్కైవ్స్లో భద్రపరిచినట్లు తెలుస్తోంది. భారత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అమెరికా మాజీ రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్కు బహుమతిగా ఇచ్చిన 'నటరాజ కాంస్య విగ్రహం', భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్, అప్పటి అమెరికా జాతీయ భద్రతా వ్యవహారాల అధ్యక్షుడి సహాయకుడు. జాకట్కు ఇచ్చిన బహుమతులు గురించిన వివరాలను కూడా ఈ జాబితాలో ప్రస్తావించారు. 2023లో మోదీ, బైడెన్కు బహుమతిగా ఇచ్చిన గంధపుచెక్కతో చేసిన ఒక పెట్టె, స్కార్ఫ్, కుంకుమ పువ్వు, టీ పొడి ఉన్న చెక్క పెట్టె, ది టెన్ ప్రిన్సిపల్ ఉపనిషత్స్ అనువాద పుస్తకం వివరాలను కూడా ఈ జాబితాలో పొందుపరిచినట్లు యూఎస్ విదేశాంగ శాఖ వెల్లడించింది. వాటిలో గంధపు చెక్క పెట్టె, స్కార్ఫ్, మరో చెక్క పెట్టెను యూఎస్ నేషనల్ ఆర్కైవ్స్లో భద్రపరిచినట్లు తెలిపింది. పాడయ్యే వస్తువులు అయిన కుంకుమ పువ్వు, టీ పొడిని సీక్రెట్ సర్వీస్. విధానాలకు అనుగుణంగా పారవేసినట్లు జాబితాలో పేర్కొంది.

# ఆమెను చూసి ఆయనకు పదవిచ్చా!

### అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లరి వాక్కులు

అమెరికా ఇంటీరియర్ సెక్రటరీగా డగ్ బర్గమ్ను నియమించారు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ నియామకంపై ట్రంప్ స్పందిస్తూ విచిత్ర వ్యాఖ్యలు చేశారు. బర్గమ్ భార్య చాలా అందంగా ఉందని, అందుకే ఆయనకు పదవి ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో బర్గమ్, ఆయన సతీమణి అక్కడే ఉండటం గమనార్హం. మాదకద్రవ్యాల కట్టడి లక్ష్యంగా ఓ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుపై ట్రంప్ గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) సంతకం చేశారు. అనంతరం ఓవల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ.. "బర్గమ్, అతని భార్య క్యాథరిన్ గుర్రపు స్వారీ చేస్తున్న వీడియో చూశానని అందులో ఆమె చాలా ఆకర్షణీయంగా కనిపించారు. ఆమె ఎవరని నా సిబ్బందిని అడిగానన్నారు. ఈ జంట గురించి వారు వివరించగానే నాకో అభిప్రాయం ఏర్పడింది. ప్రధానంగా ఆ కారణంతోనే డగ్‌కు పదవి ఇచ్చా. డగ్ బర్గమ్ విజయవంతమైన బిజినెస్ మ్యాన్. నార్త్ డకోటాకు రెండుసార్లు గవర్నర్గా పనిచేశారు. అయితే, బర్గమ్ విజయం వెనక ఆయన భార్య పాత్ర కీలకంగానే ఉండి ఉంటుంది. అద్భుతమైన జంట" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ట్రంప్పై విమర్శలు వెల్లువెత్తాయి. మహిళలను కించపరిచేలా ఆయన మాటలు ఉన్నాయంటూ పలువురు విమర్శించారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో జకోవిచ్, అల్కరాజ్



ఆస్ట్రేలియా ఓపెన్ 2026 తుది దశకు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో ప్రపంచ నంబర్ 1 నోవాక్ జకోవిచ్ (సెర్బియా), కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్) తలపడనున్నారు. అల్కరాజ్ జోరును కొనసాగిస్తూ శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి ఫైనల్‌లో అడుగుపెట్టాడు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 6-4, 7-6(5), 6-7(3), 6-7(4), 7-5 తేడాతో అల్కరాజ్ విజయం సాధించాడు. తొలి రెండు సెట్లను అల్కరాజ్ గెలుచుకున్నప్పటికీ.. జ్వెరెవ్ గట్టి పోటీనిస్తూ తర్వాతి రెండు సెట్లను టై బ్రేకర్లలో సొంతం చేసుకున్నాడు. దీంతో విజేతను తేల్చేందుకు ఐదో సెట్‌ను నిర్వహించారు. అయితే ఈ మ్యాచ్ మూడో సెట్‌లో అల్కరాజ్ కుడి కాలికి తీవ్ర గాయమైంది. ఒకానొక దశలో కదలడానికి కూడా ఇబ్బంది పడిన అల్కరాజ్.. మ్యాచ్ మధ్యలోనే వైదొలుగుతాడనే అంతా భావించారు. కానీ అల్కరాజ్ మాత్రం అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. మెడికల్ టైం అవుట్ తీసుకుని తిరిగి కోర్టులో అడుగుపెట్టాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌లో 3-5తో అల్కరాజ్ వెనుకబడినప్పటికీ.. తర్వాత తన మార్క్ షాట్లతో పుంజుకుని సెట్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు.

అదే విధంగా హోరాహోరీగా సాగిన మరో సెమీ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ యానిక్ సినర్ (ఇటలీ)పై పదిసార్లు ఛాంపియన్ నోవాక్ జకోవిచ్ గెలుపొందాడు. ఐదు సెట్లపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో సినర్, రెండో సెట్‌లో జకోవిచ్, మూడో సెట్‌లో సినర్, నాలుగో సెట్‌లో జకోవిచ్ గెలుపొందారు. చివరి సెట్‌ను గెలుచుకున్న జకోవిచ్ 3-6, 6-3, 6-4, 4-6, 4-6తో విజయం సాధించాడు. రికార్డు స్థాయిలో 25 వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన జకోవిచ్ ఈ సారి దానిని అందుకుంటాడేమో చూడాలి.



## ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో సంచలనం



ఆస్ట్రేలియన్ ఓపెన్ -2026లో సంచలనం నమోదైంది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్థానిక జోడీ ఒలివియా గడెకీ-జాన్ పియర్స్ టైటిల్ గెలిచింది. ఇదే జోడీ గతేడాది కూడా టైటిల్ ఎగరేసుకుపోయింది. తద్వారా వరుసగా రెండు ఎడిషన్లలో టైటిల్ గెలిచిన జోడీగా 37 ఏళ్ల కిందటి రికార్డును బద్దలు కొట్టింది. 1988-89లో యానా నవోత్న-జిమ్ పగ్ జోడీ వరుసగా రెండు ఆస్ట్రేలియా ఓపెన్ టైటిళ్లు గెలిచింది.

తాజా టైటిల్‌తో ఒలివియా గడెకీ-జాన్ పియర్స్ మరో రికార్డు కూడా సొంతం చేసుకుంది. మార్గరెట్ కోర్ట్-కెన్ ఫ్లెచర్ జోడీ (1963-64) తర్వాత స్వదేశంలో వరుసగా రెండు ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్ టైటిళ్లు సాధించిన జోడీగా చరిత్ర సృష్టించింది.

రాడ్ లేవర్ ఎరీనాలో శుక్రవారం జరిగిన ఫైనల్లో ఒలివియా గడెకీ-జాన్ పియర్స్ జోడీ ఫ్రెంచ్ జంట క్రిస్టినా మ్లాడెనోవిక్- మాన్యుయెల్ గినార్డ్‌పై గెలుపొందింది.

## సిమ్యులేషన్ మ్యాచ్‌లో తిలక్ వర్మ



టీమిండియా యువ బ్యాటర్, ఆసియా కప్ హీరో తిలక్ వర్మ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్నాడు. ఇటీవల సర్జరీ అనంతరం అతడు ఫిట్నెస్ నిరూపించుకునే పనిలో పడ్డాడు. ఫిబ్రవరి 7 నుంచే భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతడు శుక్రవారం సిమ్యులేషన్ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. ఫిట్నెస్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత తిలక్ భారత శిబిరంలో చేరనున్నాడు. నిజానికి అతడు న్యూజిలాండ్ సిరీస్లోనే భారత జట్టులోకి వస్తాడనే వార్తలు వచ్చాయి. కానీ టీవమ్ మేనేజ్‌మెంట్ మాత్రం తిలక్ వర్మకు రీప్లేస్‌మెంట్‌గా శ్రేయస్ అయ్యర్‌ను తీసుకుంది. ఫుల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తే తిలక్‌వర్మ ఫిబ్రవరి 3న ముంబయిలో టీమ్ ఇండియాతో కలుస్తాడని బీసీసీఐ తెలిపింది.

అలాగే వెన్ను గాయం వల్ల దాదాపు సంవత్సరకాలంగా ఆటకు దూరమైన మయాంక్ అగర్వాల్ సైతం ఫిట్‌నెస్ సాధించాడు. టీ20 వరల్డ్ కప్ వార్మప్ మ్యాచుల్లో ఇండియా 'ఎ' తరపున అతడు మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ -2024 సీజన్లో మయాంక్ ఆకట్టుకున్నాడు. అయితే గాయం వల్ల 2025 సీజన్లో కేవలం రెండు మ్యాచ్లు మాత్రమే ఆడాడు. లక్నో సూపర్ జెయింట్స్ అతడిని 2026 సీజన్ కోసం రిటైన్ చేసుకుంది.

భుజం గాయం కారణంగా ఆటకు దూరమైన రియాన్ పరాగ్ సైతం శుక్రవారమే సిమ్యులేషన్ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. అతడు కూడా ఫిట్నెస్ క్లియరెన్స్ సాధించే అవకాశం కనిపిస్తోంది. అలాగే వాషింగ్టన్ సుందర్ త్వరలో సిమ్యులేషన్ మ్యాచ్ ఆడే ఛాన్స్ ఉంది. అతడు వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో పక్కటెముకల గాయానికి గురైన విషయం తెలిసిందే. దీంతో అతడు తర్వాత రెండు వన్డేలు, టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు.

## అది బంగ్లా స్వయంకృతం



టీ20 వరల్డ్ కప్ -2026 నుంచి బంగ్లాదేశ్‌ను తప్పించటం పూర్తిగా ఆ దేశ స్వయంకృతాపరాధమేనని మాజీ క్రికెటర్ సురేష్ రైనా అన్నాడు. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా టీ 20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. అయితే భద్రత కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (బీసీబీ) తమ క్రీడాకారులను భారత్‌కు పంపడానికి ఒప్పుకోలేదు. తమ మ్యాచ్ వేదికలను శ్రీలంకకు మార్చమని ఐసీసీపై ఒత్తిడి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే బంగ్లాదేశ్ చెప్పినట్లు భారత్‌లో భద్రతా సమస్యలు లేనందున ఐసీసీ దీనికి అంగీకరించలేదు. దీంతో బంగ్లాదేశ్ మెగా టోర్నీ నుంచి తప్పుకుంది. ర్యాంకుల ఆధారంగా బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌ను ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ కోసం ఎంపిక చేసింది. ఈ పరిణామాలపై టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏదైతే జరిగిందో అదంతా బంగ్లాదేశ్ స్వయంకృతాపరాధం. భారత్‌లో భద్రతాపరమైన సమస్యలు లేవు. నా ఉద్దేశంలో ఇదంతా బంగ్లాదేశ్ తప్పు. ఆ దేశ క్రికెట్ జట్టు భారత్ కు రాకపోవడం వల్ల చాలా కోల్పోనుంది. నిజానికి ఆ టీమ్ చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ఆ జట్టు స్పిన్నర్లకు భారత్ పిచ్‌ల గురించి బాగా తెలుసునని సురేష్ రైనా అన్నాడు.

అలాగే టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో ఐసీసీ ఛైర్మన్ జైషా వ్యాఖ్యల గురించి కూడా సురేశ్ రైనా మాట్లాడాడు. 'టీ20 వరల్డ్ కప్ ఆడేందుకు ఎవరైతే భారత్‌కు రారో.. వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని ఐసీసీ ఛైర్మన్ చెప్పారు. అలాగే ఆ దేశ క్రికెట్ బోర్డులు సైతం భారీగా నష్టపోయే అవకాశమూ ఉందని సురేష్ రైనా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

## డబ్ల్యూపీఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు గుజరాత్

### - ముంబయిపై 11 పరుగులతో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) లో గుజరాత్ ప్లే ఆఫ్స్‌కు చేరింది. వడోదర వేదికగా ముంబయితో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ముంబయి 7 వికెట్లు కోల్పోయి 156 పరుగులకు పరిమితమైంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (82 నాటౌట్) పోరాటం వృథా అయ్యింది. గుజరాత్ బౌలర్లలో సోఫీ డివైన్, జార్జియా వేర్హామ్ చెరో 2 వికెట్లు పడగొట్టగా... కష్వీ గౌతమ్, రాజేశ్వరి గైక్వాడ్, గార్డ్నర్ తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కి దిగిన గుజరాత్ బ్యాటర్లు రాణించారు. నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేశారు. ముంబైకి 168 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. గుజరాత్ బ్యాటర్లలో కెప్టెన్ గార్డ్‌నర్(46), జార్జియా(44 నాటౌట్) చెలరేగి ఆడారు.

బెత్ మూనీ(5) మరోసారి నిరాశ పర్చింది. సోఫీ డివైన్(25), అనుష్క శర్మ(33) పర్వాలేదనిపించారు. భర్తి ఫల్మలి(5 నాటౌట్) నాటౌట్‌గా నిలిచింది. కెప్టెన్ గార్డ్‌నర్ తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. ముంబై బౌలర్లలో అమేలియా కెర్ 2, షబ్నిం ఇస్మాయిల్, నాట్ సీవర్ బ్రంట్ చెరో వికెట్ పడగొట్టారు.

పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ అందరికంటే ఇప్పటికే ఫైనల్స్ చేరిన విషయం తెలిసిందే.

